

# మనోహరంగా రామయ్య కళ్యాణం

-అధిక సంఖ్యలో వీక్షించి తరించిన భక్తజనం

16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 12, మార్చి 2023 16 పేజీలు



# కథ మళ్లీ.. మొదటికొచ్చింది

- పోడు పరిష్కారంలో మరోట్విస్ట్
- గిరిజనేతర లబ్ధిదారులకు కేంద్ర అనుమతి కావాలట
- సిఎం కెసిఆర్ ప్రకటనతో ఆవిరైన ఆశలు
- చట్టసవరణ లేకుండా ముఖ్యమంత్రి విజ్ఞప్తికి విలువ ఉంటుందా ?
- పార్టీ మారిన ఎంఎల్ఎల్లో ఆందోళన

అశ్వారావుపేట-ప్రభాతవార్త: ఏ ముహూర్తాన పోడు పట్టాలిచ్చేందుకు భారత ప్రభుత్వం తలంచిందోగానీ..,23 ఏళ్ళు దాటుబోతున్నా ఈ విషయంలో పేదలకు పూర్తి న్యాయం జరగడం లేదు. ఎన్నో విఘ్నాలు దాటుకుని.,ఇప్పుడే దీనికొక పరిష్కారం దొరు కుతున్నదనుకుంటున్న దశలో.,ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన తాజా ప్రకటన మళ్ళీ గందరగోళాన్ని తెచ్చిపెట్టింది. పోడు చట్టంలోని నిబంధనలకు అర్హత సాధించిన "గిరిజ నేతర నిరుపేదల" ఆశలు ఆవిరైపోయా యి. కథ మొదటికొచ్చింది.



2 లో..



## వార్త పత్రిక ఆధ్వర్యంలో..

# మెగా టోర్నీ అమోఘం



- ఏఎస్పీ పంకజ్ అధికారులను సమన్వయం చేయడం గొప్ప ఆలోచన : జడ్జి రామారావు
- పోటీపోటీగా తలపడిన జట్లు
- సింగరేణి టీంపై పోలీస్ జట్టు విజయం
- జ్యుడీషియల్ టీమ్పై మీడియా జట్టు ఘన విజయం
- ఫైనల్‌కి చేరిన కలెక్టరేట్ టీమ్



2లో...

కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:



వార్త దినపత్రిక 27వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా రెండవ రోజు ఆట ముగిసే సమయానికి వార్త దినపత్రిక వారు మూడు మ్యాచ్‌లు నిర్వహిం చడమైంది. ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు జడ్జి రామారావు, ఏఎస్పీ పంకజ్ పరితోష్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా జడ్జి రామారావు టాస్ వేసి రెండవ రోజు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఏఎస్పీ మాట్లాడుతూ... వార్త పత్రిక నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో అధికారుల సమన్వయం చేసుకుంటూ టోర్నమెంట్ నిర్వహించడం చాలా గొప్ప విషమని అన్నారు. ఎప్పుడూ తమ విధినిర్వహణలో బిజీగా ఉండటంతో పాటు ఎన్నో టెన్షన్లతో గడిపే వారికి కొద్దిసేపు ఆట విడుపుగా, మైండ్ రిలాక్సేషన్ కోసం ఈ క్రికెట్ పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. పోలీస్, మీడియా, జ్యుడీషియల్, ఫారెస్టు,



16లో...

# ఫోక్సోయాక్ట్, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో సకాలంలో చార్జ్‌షీట్ దాఖలు చేయాలి

- వ్యవస్థీకృత నేరాలపై నిరంతరం నిఘా
- సీసీ కెమెరాల అవశ్యకత, ఏర్పాటుపై క్షేత్రస్థాయిలో దృష్టి: సీపీ



16లో...

# జడ్డీనే అంబులెన్స్

12 కిలోమీటర్లు కాలినడకనే అనారోగ్యంతో ఉన్న ఆదివాసీ మహిళను ఆస్పత్రికి తరలింపు

# కథ మళ్ళీ మొదటికొచ్చింది

(మొదటి పేజీ తరువాయి..)

భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా, ఈ తరహా లబ్ధిదారులు-వారి బంధువులు-స్నేహితులు కలిపి ఎంత లేదన్నా లక్షకు పైగా ఉంటారు. ఓపక్కన "గిరిజన లబ్ధిదారులకు" పోడు పట్టాలిస్తూ.., ఈ గిరిజనేతర అభాగ్యులకు మొండి చేయి చూపించడంతో, క్షేత్రస్థాయిలో తిరుగుబాటు ధోరణులు ప్రబలే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ లక్షకు పైగా ప్రజలు., రానున్న ఎన్నికల్లో "బిఆర్ఎస్" కి వ్యతిరేకంగా ఖచ్చితంగా పనిచేస్తారనే సంకేతాలు అదే పార్టీ క్యాడర్‌నుంచి వెలువడు తున్నాయి. కేవలం పోడు హక్కుల్ని సాధించే ప్రధాన ఎజెండాతో., పలువురు ఎంఎల్ఎలు ఆనాడు టిఆర్ఎస్‌లో చేరిపోయారు. కాంగ్రెస్- టిడిపిల నుంచి ఎన్నికయిన వీరంతా చాలా రోజులుగా ఇదే మాట చెబుతూ..,తమ ఫిరాయింపుని కాదు..కాదు, పార్టీ మార్పుని సమర్ధించు కుంటూ వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వ తాజా తీరుతెన్నులు వారిలో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఇది చాలా ప్రధాన అంశం. లోతుగా విశ్లేషిస్తే ఇందులో ఎన్నో ధర్మసందేహాలు కలుగుతాయి. అవేమిటో గమనిద్దాం.

### గిరిజనేతరుల విషయంలో కేంద్రం అనుమతి అనివార్యం : ముఖ్యమంత్రి కెసిఆర్

కెసిఆర్ తాజా ప్రకటన ప్రకంపనలు రేపుతున్నది. నిజానికి పోడు పట్టాల మంజూరు అంశంలో ఒక్క నెల ముందుకు వెళ్ళి చర్చిస్తే.,మొన్న ఫిబ్రవరి నెల చివరికల్లా సర్టిఫికెట్లు ఇచ్చేస్తామని సాక్షాత్తూ ఆయనే అసెంబ్లీలో ప్రకటించారు. సరే పాలనాపరమైన జాప్యం ఎలాగూ తప్పదు. అదికాదిక్కడ సమస్య. గిరిజనేతర పోడు లబ్ధిదారులను పూర్తిగా పక్కనపెట్టి (గొత్తికోయలతో పాటుగా), కేవలం గిరిజనులకు మాత్రమే రాజముద్రవేశారు. తాజా పంపిణీలో నాన్‌ట్రైబ్స్‌కి స్థానం లేదనేశారు. అందుకుగల కారణాలను మాత్రం ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేదు. గొత్తికోయలంటే పోనీ..,వీళ్ళు ఈమధ్యకాలంలో వలస వచ్చారు కాబట్టి, జాతీయ అటవీహక్కుల చట్టంలోని నిబంధనలు వారికి వర్తించవని అనుకోవచ్చు. మరి గిరిజనేతర పోడుదారులు చేసిన పాపమేంటో తెలియలేదు. ఫారెస్ట్‌డ్వెల్లర్స్ ఏక్ట్ ఏం చెప్పింది ? ఇందులోని కటాఫ్‌డేట్‌కి ముందుగా గరిష్ఠంగా మూడు తరాలపాటు అడవుల్లో సాగు చేసుకుంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్న గిరిజనేతరులకు కూడా హక్కులు ఇమ్మందా లేదా ? భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 30వేల కుటుంబాలు అందుకు పూర్తి అర్హత సాధించారా లేదా ? ఇవన్నీ పక్కాగా రికార్డులే ఉన్నాయికదా ? మరి పార్లమెంట్ ఆమోదించిన చట్ట పరిధిలోకి వచ్చిన ఈ నిర్భాగ్యులను ఏ వంకతో మూలన పడేశారో చెప్పాలి. చట్టానికి లోబడి ఎంపికైన ఈ అర్హులకు పోడు పట్టాలివ్వడానికి " మళ్ళీ కొత్తగా కేంద్ర ప్రభుత్వం" అనుమతి ఇవ్వడమేంటో అర్ధంకావడంలేదు. అసలు ఈ అవసరమే ఇక్కడ ఉత్పన్నం కాదుకదా. మరి కెసిఆర్ ఈ మాట ఎందుకు అన్నారో అంతా అయోమయంగా ఉన్నది. చట్ట పరిధిలోకి రాకపోతే ఖచ్చితంగా వారు అనర్హులే. వచ్చిన తరువాత మళ్ళీ వారికి లబ్ధి అందించడానికి కేంద్ర అనుమతి అవసరమంటే ఇంతకన్నా అసంబద్ధత మరోటి ఉంటుందా.

### ఎవరి విషయంలో అనుమతి తీసుకోవాలి ?

నిజంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి వస్తే అది ఎవరి విషయంలో అవసరమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు కదా. చట్టం పొందుపరచిన కటాఫ్ డేట్ నిబంధనలోకి రాకుండా..,చట్టవిరుద్ధంగా అడవుల్ని నరికి అందులో అక్రమ సాగు చేస్తున్న వారికి పట్టాలివ్వాలంటే మాత్రం.,"సిఎం సాబ్" కేంద్రాన్ని అనుమతి కోరాలి. ఐతే ఇక్కడ మనం ఆలోచించాల్సింది ఇంకోటుంది. సిఎం గారు కేంద్రానికి లేఖ రాస్తానని అన్నారంటే..,జాతీయ అటవీహక్కుల చట్ట పరిధిలోకి రాని వారికి కూడా పట్టాసర్టిపికెట్లు ఇవ్వడానికి "ఎగ్జెంప్షన్" కోరడమే కదా. నిజంగా ఇది జరిగేదేనా ? చట్టాన్ని పక్కనపెట్టి..,కేంద్ర ప్రభుత్వం వారు మన కెసిఆర్ విజ్ఞప్తిని యుద్ధప్రాతిపదికన అమోదించే అవకాశం ఉంటుందా ? ఉంటుందో ఉండదో పౌరులకు ఆమాత్రం అవగాహన ఉండదా ? నిజంగా అలా చేయాలంటే భారత పార్లమెంట్ మళ్ళీ సవరణలు చేయాలి. కేవలం ఒక రాష్ట్రముఖ్యమంత్రి విజ్ఞప్తిని పరిగణలోకి తీసేసుకుని "చట్టం చెప్పని వారికి కూడా ఆమోదం తెలిపేయండి" అని ఆదేశాలు ఇవ్వడం సాధ్యమేనా ? అందువల్ల డ్వెల్లర్స్ ఏక్ట్ పరిధిలోకి రానివారు గిరిజనులైనా, గిరిజనేతరులైనా, వీళ్ళకీ అవకాశం కల్పించాలంటే విధిగా మళ్ళీ పార్లమెంట్‌లో సవరణలు జరగాలి. ఆ ప్రక్రియ లేకుండా వీరికి న్యాయం చేయలేరు. ఏక్ట్ పరిధిలోకి వచ్చే లబ్ధిదారులకు కొత్తగా కేంద్రాన్ని ప్రాధేయపడనవసరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నిర్భయంగా పట్టాలిచ్చేయవచ్చు కదా. మరి ముఖ్యమంత్రి ఏ ఉద్దేశ్య ంతో ఇలాంటి నిర్ణయం తీసుకున్నారో..,జిల్లాలోని ఎంఎల్ఎ లే స్పష్టం చేయాలి.



# ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి

**-మాజీ ఎంపి మిడియం బాబురావు**

భద్రాచలం ప్రభాతవార్త:

గిరిజన అభ్యుదయ భవనంలో భద్రాచలంలో ప్రారంభమైన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభల సన్నాహక సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ, టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మిడియం బాబూరావు, రాష్ట్ర కార్యదర్శి తుడుసం భీంరావు పాల్గొని మాట్లాడుతూ.. వచ్చే నెల ఏప్రిల్ 26,27వ తేదీలలో సంస్కృతి సంప్రదాయాల కల్చరల్ ప్రోగ్రామ్స్ కార్యక్రమాలను ఏప్రిల్ 28, 29 తేదీలలో జరిగే తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని గిరిజనుల భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని వేలాది మందితో భద్రాచలం పట్టణంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని, ఆదివాసీలందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, గిరిజన చట్టాలను తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, అట్లాంటి ప్రయత్నాలు మానుకోవాలని, జీవో నెంబర్ త్రీని చట్టం రూపకల్పన చేయాలని అన్నారు. ఆదివాసీలు సాగు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలకు కూడా హక్కుపత్రాలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత ఆదివాసీలకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం 15 కులాలను రాష్ట్ర ప్రభుత్వం 13 కులాలను ఎస్టీ జాబితాలో కలపడం సరికాదని, ఐదో షెడ్యూల్ ప్రాంతంలో పెసా చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి వాళ్ళ యొక్క తెగ ఆచారాలు పక్కన పెట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కులాలను ఎస్టీ జాబితాలో కలపడంని తెలంగాణ ఆదివాసీలను ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరిక చేశారు. అనంతరం ఆదివాసీ అడ్వకేట్ పాయం రవివర్మ, ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. పూనెం వీరభద్రం ఆహాన సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సరియం కోటేశ్వరావుని, కోశాధికారిగా సోయం జోగారావును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఏజిఎస్ రాష్ట్ర సహాకార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు గౌరీ నాగేశ్వరరావు, పాయం నరసింహారావు, మడివి నరసింహారావు, కుంజ శ్రీను, గౌరమ్మ, తోడం తిరుపతిరావు, ఎం.లక్ష్మి, మడకం సతీష్, అప్క రంగయ్య, సోయం సుబ్బు, పొడియం వెంకటేశ్వర్లు, రమేష్, ఇర్ప శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వార్త పత్రిక ఆధ్వర్యంలో మెగా టోర్నీ అమోఘం

(మొదటి పేజీ తరువాయి..)

ఎడ్యుకేషన్, కలెక్టరేట్, డాక్టర్స్, సింగరేణి నుంచి అధికారులు, ఉద్యోగుల జట్లను ఎంపిక చేసి పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒకే వేదికపై ఎనిమిది విభాగాలకు చెందిన వారితో క్రికెట్ మెగా టోర్నీ జరపడం హ్యాట్సాఫ్ అన్నారు. వార్తా పత్రిక ప్రజల సమస్యలను అధికారులకు తెలియజేస్తూ వారి సమస్యల పరిష్కారంలో తమవంతు పాత్ర పోషిస్తుందని, వార్తా పత్రికకు పూర్వ వైభవం వచ్చిందని అన్నారు. అందరినీ ఏకం చేస్తూ సమన్వయంతో పోటీలు నిర్వహిస్తున్న వార్తా పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటి వరకు దినపత్రికలు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఇదే తొలిసారి అని అన్నారు. ఏడు శాఖలతో పాటు మీడియా మిత్రులు కూడా తలపడటం చాలా బాగుందని, ఈ క్రీడల వల్ల అధికారులు, మీడియా మధ్య స్నేహాభావం మరింత పెరుగుతుందని చెప్పారు.

### - పోటీపోటీగా తలపడిన జట్లు

వార్తా పత్రిక ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో రెండవ రోజు శనివారం హోరాహోరీగా క్రీడాకారులు తలపడ్డారు. మొదటి మ్యాచ్‌లో మీడియా వర్సెస్ జ్యుడీషియల్ మధ్య పోటీ జరిగింది. నిర్ణీత 12 ఓవర్లలో 55 పరుగులు సాధించిన జ్యుడీషియల్ జట్టుపై మీడియా జట్టు బ్యాటింగ్‌లో దుమ్ము లేపింది. మొత్తం 8 ఓవర్లలోనే 56 పరుగులు సాధించి సత్తా చాటుకుంది. రెండవ మ్యాచ్‌లో పోలీస్ వర్సెస్ సింగరేరణి జట్లు తలపడ్డాయి. పోలీస్ జట్టు సింగరేణి జట్టుపై విజయం సాధించి సెమిస్‌కు చేరుకుంది. నిర్ణీత 15 ఓవర్లలో పోలీస్ టీమ్ 136 పరుగులు చేసి 137 పరుగుల లక్ష్యాన్ని సింగరేణి జట్టు ముందు ఉంచింది. బ్యాటింగ్ చేపట్టిన సింగరేణి జట్టు 84 పరుగుల వద్ద ఓటమి చవిచూసింది. దీంతో పోలీస్ జట్టు విజయం సాధించింది. మొదటి మ్యాచ్‌లో గెలిచిన మీడియా జట్టు, రెండవ మ్యాచ్‌లో గెలిచిన పోలీస్ జట్ల మధ్య ఆదివారం నాడు సెమీఫైనల్ జరగనుంది. అదే విధంగా మొదటి సెమీఫైనల్ మ్యాచ్‌లో డీఈవో టీమ్, కలెక్టరేట్ టీమ్‌లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేపట్టిన డీఈవో జట్టు నిర్ణీత ఓవర్లలో 110 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కలెక్టరేట్ జట్టు సునాయాసంగా ఒక వికెట్ నష్టానికి 111 పరుగులు సాధించి విజయఢంకా మోగించి ఆదివారం జరిగే ఫైనల్‌లో బెర్త్ ఖరారు చేసింది. ఆదివారం జరిగే సెమీఫైనల్‌లో పోలీస్ వర్సెస్ మీడియా జట్లు తలపడగా వీరిలో గెలిచిన జట్టుతో కలెక్టరేట్ జట్టు ఫైనల్ మ్యాచ్ ఆడనుంది.









# దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*బీబీనగర్, మార్చి 11 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల ప్రజలు గ్రామాల్లో చోటు చేసుకుంటున్న తరచు దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సైదులు కోరారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ దొంగతనాలు తరచుగా జరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో వృద్దులు ఒంటరిగా ఉంటున్న మహిళలు జాగ్రత్తగా ఉంటూ ఎవ్వరైనా గుర్తు తెలియని వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు వచ్చి డోర్ కొట్టినట్టినా ఎట్టి పరిస్థితుల్లో డోరు తీయకుండా పక్కవారికి గానీ, పోలీసులకు గాని, 100కు డయల్ ద్వారా సమాచారం అందించాలన్నారు. గ్రామానికి కొత్త వ్యక్తులు గాని, గుర్తు తెలియని వ్యక్తులు గానీ వచ్చి ఏదైనా సమాచారం అడిగడినప్పుడు వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లోకి నెంబర్ ప్లేట్లు లేకుండా ఉన్న బైకులపై వచ్చి హెల్మెట్ పెట్టుకుని, మాస్కు ధరించి అనుమానాస్పదంగా తిరిగినట్లైతే వెంటనే పోలీసుకలు సమాచారం అందించాలన్నారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో ఎవ్వరు కూడా ఆరు బయటగాని, బిల్డింగ్‌పైన గాని విలువైన ఆభరణాలు ధరించి పడుకోకూడదన్నారు. అనుమానిత వ్యక్తులపై తమ నెంబర్ 9440795647కు ఫోన్ చేసి తెలపాలని ఆయన కోరారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం





కామేపల్లి, మార్చి 11 (ప్రభాతవార్త) : ఎమ్మెల్సీ కవిత పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరశిస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు ఆధ్వర్యంలో కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో శనివారం బండి సంజయ్ దిష్టిబొమ్మను గేదెపై తిప్పిన అనంతరం దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొమ్మినేని శ్రీను, ధనియాకుల మాధవరావు, శంకర్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల భారిన పడి దుప్పి మృతి

### అంతరించి పోతున్న అడవి జంతువులు

సత్తుపల్లి, మార్చి 11, (ప్రభాతవార్త): అంతరించి పోతున్న అడవి జంతువులపై సంబంధిత అటవీశాఖ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో అడవి జంతువులు అంతరించి పోతున్నాయని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సత్తుపల్లి ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో దుప్పులు, కుందేళ్లు, జింకలు, అడవి గొర్రెలు,

పులులు, సింహాలు తదితర అటవీ జంతువులు అంతరించి పోయాయని, సత్తుపల్లి సమీపంలో 350 ఎకరాలలో ఏర్పాటు చేసిన అర్బన్ పార్కులో జీవిస్తున్నటువంటి దుప్పులు, కుందేళ్లు భావి తరాల వారికి గుర్తుండిపోయే విధంగా పెరిగే ఈ జంతువులకు కూడా రక్షణ లేకుండా పోయిందని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పార్కులో సమృద్ధిగా పెరుగుతున్న అడవిలో జీవిస్తున్నటువంటి



జంతువులకు ఫారెస్టు అధికారులు మూడు వైపులా పెన్సింగ్ తీగ వేసి సింగరేణి వైపు ఉన్నటువంటి ఓ వైపు పెన్సింగ్ వేయకుండా వదిలేయడంతో సింగరేణి వారు ప్రతి రోజు మైన్స్‌లో జరిపే బాంబ్ బ్లాస్టింగ్ శబ్దాలకు ఈ జంతువులు తరచూ భయపడి బయటకు వస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. దీనిలో భాగంగానే శనివారం అర్బన్ పార్కు నుంచి దుప్పి బయటకు వచ్చి గౌరిగూడెం సమీపంలో ఊర కుక్కలు తరమడంతో కొత్తూరు మీదుగా గౌరిగూడెం వరకు రావడంతో గ్రామస్తులు చూసి ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. రేంజర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఫారెస్టర్ నర్సింహా, గార్డ్ వెంకటేశ్వర్లు సిబ్బంది ప్రదేశం వద్దకు వెళ్లి దుప్పికి పోస్టు మార్టం నిర్వహించి సిబ్బంది ఫైర్ చేయడం జరిగింది. అర్బన్ పార్కులో పెరుగుతున్న ఈ అడవి జంతువులకు సింగరేణి వైపు ఉన్న పెన్సింగ్ లేక పోవడంతో బయటకు వస్తున్నాయని సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆ వైపు కూడా పెన్సింగ్ వేసి జంతువులను కాపాడాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు. ఈ మధ్య కాలంలోనే ఈ పార్కు నుంచి బయటకు వచ్చి వాహనాల కింద పడి మృతి చెందడం, మరికొన్ని కక్కుల భారిన పడి పలు రకాలుగా ఈ దుప్పులు, కుందేళ్లు కూడా మృత్యువాత పడిన సంఘటనలు చాలా ఉన్నాయని ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి జంతువుల ఉనికిని కాపాడి భావి తరాల వారికి గుర్తుండే విధంగా చూడాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

## ఎంపి బండి సంజయ్ మహిళలకు క్షమాపణ చెప్పాలి

### ఎమ్మెల్యే సండ్ర ఆధ్వర్యంలో మహిళల ర్యాలీ

సత్తుపల్లి, మార్చి 11,(ప్రభాతవార్త): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ మహిళలకు క్షమాపణలు చేప్పాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో శనివారం మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని ఎంపి హోదాలో ఉన్న బండి సంజయ్ మహిళలను గౌరవించాల్సింది పోయి అనుచిత వ్యాఖ్యలు చేశారని బహిరంగంగా మహిళలకు క్షమాపణలు చెప్పాలని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్తుపల్లి రింగ్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ మహిళలు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డిసిసిబి చైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్య, ఆత్మ చైర్మన్లు ఎస్. హరికృష్ణారెడ్డి, వనమా వాసు, ఎంపిపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, రాధిక బాబి, గ్రాండ్ మౌలాలి, ఎస్‌కె. చాంద్‌పాషా, అద్దంకి అనీల్, రఘు, ప్రవీణ్, ఎం. పద్మావతి, జ్యోతి నిర్మల, సర్పంచ్‌లు త మ్మూరు,ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, మందపాటి శ్రీనివాసరెడ్డి, కంచర్ల రమాదేవి, ఒగ్గు విజయలక్ష్మి, ఎంపీటీసీలు మరియు జెడ్పీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఎంపిపిల నిరసన



తల్లాడ, మార్చి 11, (ప్రభాతవార్త): ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు విజ్ఞప్తి మేరకు జిల్లా నుండి వెళ్ళిన ఎంపిపిలు ఢిల్లీలో ఎమ్మెల్సీ కవితకు ఇడి సమన్లు జారీ చేయడాన్ని నిరసిస్తూ నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో బీఆర్ఎస్ నాయకులపై అక్రమకేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఢిల్లీలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం పలు చారిత్రాత్మక ప్రదేశాలను తిలకించారు. బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించారు. కవితకు క్షమాపణ చెప్పాలన్నారు.

## నేరాలు-దారుణాలు

### న్యూఢిల్లీలో బీజేపీకి వ్యతిరేకంగా ఎంపీపీల ఆందోళన



కామేపల్లి, మార్చి 11 (ప్రభాతవార్త): భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అవమానకరమైన రీతిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యాలను నిరసిస్తూ శనివారం న్యూఢిల్లీలో స్టడీ టూర్‌లో ఖమ్మం జిల్లాకు చెందిన ఎంపీపీలు తెలంగాణ భవన్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దేశ్‌కి బదావ్ మోడీ క హటావ్ అంటూ నినదించారు. కవితపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన బండి సంజయ్‌ని వెంటనే పోలీసులు అరెస్టు చేయాలని ఎంపీపీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి ఎంపిపి బానోత్ సునీతరాందాస్ నాయక్ తోపాటు ఖమ్మం జిల్లాకు చెందిన ఎంపీపీలంతా పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబు యాదవ్



కామేపల్లి, మార్చి 11 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామంలో జక్కుల వెంకన్న, వెంకటనర్సమ్మ ఏకైక పుత్రుడు జక్కుల రమేష్ యాదవ్, మునితల వివాహ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ శనివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్, ఇమ్మడి రామనాథం, గట్టికొప్పుల నారాయణరెడ్డి, రాసాల కృష్ణ, సుంకిరెడ్డి దామోదర్‌రెడ్డి, కాలసాని వెంకటబిక్షం, కాట్రాల రాంబాబు, గడ్డం వెంకన్న, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### మద్దులపల్లిలో పురోహితుడు బాచిమంచి మృతి

కామేపల్లి, మార్చి 11 (ప్రభాతవార్త): మద్దులపల్లి గ్రామంలో పురోహితుడు బాచి మంచి అప్పారావు (82) మృతి చెందారు. గ్రామస్తులకథనం మేరకు ఇలా ఉన్నాయి. వయో భారంతో పాటు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె



కలరు. అప్పారావు మృతదేహంపై డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, మల్లెంపాటి నర్సింహారావు, కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, సుంకిరెడ్డి దామోదర్‌రెడ్డి, గ్రామస్తులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయకులు శనివారం పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. పురోహితుడు అప్పారావు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అప్పారావు సేవలు మరువలేనివని కొనియాడారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.




# తక్షణమే బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

## -బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11:

బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ తక్షణమే క్షమాపణ చెప్పాలని, ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో శనివారం బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఇంకెప్పుడు మహిళ నాయకులపట్ల మర్యాదలేకుండా మాట్లాడినా, తప్పుడు వ్యాఖ్యలు చేసినా తీవ్ర



పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను తీవ్రంగా హెచ్చరించారు. తక్షణమే బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, దాసరి కవిత, పాకాల రమాదేవి, తుంగల చంద్రకళ, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, జావీద్ పాషా, వట్టం రాంబాబు, ఏనిక ప్రసాద్, మేకల రవి, బాబ్ జానీ, ఉద్దండు, బాబురావు, రాజ్‌కుమార్, రమేష్, నాగేశ్వరరావు, రుద్ర వెంకట్, భరత్, సతీష్, హరిప్రసాద్, రామకోటి, గౌసియా, శ్యామలా, మధవి, సుజాత, చంద్రకళ పాల్గొన్నారు.

# డెంగ్యూతో విద్యార్థి మృతి

అశ్వాపురం,మార్చి11,ప్రభాతవార్త.



డెంగ్యూతో విద్యార్థి మృతిచెందిన ఘటన శనివారం మండలపరిధిలోని అమెర్దా పంచాయతీలో చోటుచేసుకుంది. అమెర్దా గ్రామానికి చెందిన బర్ల వెంకటేశ్వర్లు-బాయమ్మ కుమారుడు ప్రణీత్(22)గత వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ స్థానికంగా చికిత్స పొందుతూ, తగ్గకపోవడంతో శుక్రవారం భద్రాచలంలోని ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు పాల్వంచ కెఎల్ఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్నాడు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

## బండి సంజయ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న బీఆర్ఎస్

కరకగూడెం, ప్రభాతవార్త:



ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కరకగూడెం ప్రధాన కూడలిలోనిరసన కార్యక్రమం చేపట్టి బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రావుల సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులుగా ఉండి మహిళా అనికూడా చూడకుండా స్థాయిని మరిచి మాట్లాడం మంచి సాంప్రదాయం కాదన్నారు. బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని ఆమెకు క్షమాపణ చెప్పకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు, ఖబర్దార్ బండి సంజయ్ తెలంగాణలో బిజెపిపార్టీ నిలదొక్కుకోవడం కోసం మీరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అదికారంలోకి వస్తుందన్నారు. సర్పంచులు పాయం నర్సింహారావు, పోలెబోయిన నర్సింహారావు, కొమరం రాంబాబు, కొంపెల్లి పెద్ద రామలింగం, అక్కిరెడ్డి వెంకట్‌రెడ్డి, రేగా సత్యనారాయణ, రావుల కనకయ్య, గుడ్ల రంజిత్‌కుమార్. ఖమృన్నిసా తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31 వరకు సీపీఆర్ఎంఎస్ ధరఖాస్తు చేసుకోవాలి

## -మణుగూరు ఏరియా జీఎం డి.రాంచందర్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11:



సింగరేణి సంస్థలో పని చేస్తూ రిటైర్డ్ అయిన ఉద్యోగులు ఈ నెల 31 తేదీ వరకు కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీమ్(సీపీఆర్ఎంఎస్) లో చేరుటకు ధరఖాస్తు చేసుకోవచ్చు అని సింగరేణి సంస్థ యాజమాన్యం ధరఖాస్తు గడువు పొడిగించినట్లు మణుగూరు ఏరియా జీఎం డి.రాంచందర్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. గతంలో సకాలంలో ధరఖాస్తులు చేసుకోలేని వారికి మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ గడువు పొడిగించినట్లు తెలిపారు.

# ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

## -ఏటీపీ రాష్ట్ర అధ్యక్షులు జయబాబు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11:

ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(ఏటీపీ) రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు అన్నారు. ఆయన శనివారం మణుగూరు హనుమాన్ పంక్షన్ హాల్ నందు నిర్వహించిన ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా మహాసభలో పాల్గొని మాట్లాడారు. జీవో ఎంఎస్ నెం.3ను చట్ట బద్దత చేయాలని అన్నారు. అనంతరం ఏటీపీ వ్యవస్థాపకులు కొర్స వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసీ చట్టాలు, హక్కుల పట్ల ప్రతి ఒక్కరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పోడు భూములకు పట్టాలు, ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు, ప్రమోషన్లు కల్పించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ జీఎం కుంజా శంకర్, రాష్ట్ర నాయకులు చీమల సత్యం, పూనెం సారయ్య, బట్ట నాగేశ్వరరావు, హనుమంతరావు, నాగయ్య, శేఖర్, బిజ్జ శ్రీనివాస్, ముడిగె సమ్మయ్య, సింగ రవిబాబు, వెంకటేశ్వర్లు, పొలెబోయిన అనిల్‌కుమార్, గొంది వెంకటేశ్వర్లు, నాగ శ్రీ, పద్మావతి, వరలక్ష్మీదేవి, యశోద, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడి వివాహానికి హాజరైన సీతక్క

అశ్వాపురం,మార్చి11,ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య-లక్ష్మి వివాహం శనివారం పాల్వంచ మండలం పెద్దమ్మగుడి సన్నిధిలోని ఎస్సార్ గార్డెన్స్‌లో కుటుంబసభ్యులు, పార్టీ శ్రేణుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. వివాహానికి ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క, ఆమె తనయుడు సూర్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత, బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ, మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ, పినపాక నియోజకవర్గం అన్నిమండలాల అధ్యక్షులు ముత్యం చారి, ఇక్బాల్ హుస్సేన్, పేర్న నవీన్, దుగ్గంపూడి కృష్ణారెడ్డి, భద్రాచలం నియోజక వర్గం నుండి నల్లమల దుర్గాప్రసాద్, పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, బీరం సుధాకర్‌రెడ్డి, కణితి కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు.

# కవితపై చేసిన వ్యాఖ్యలపై నిరసనగా బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై నిరసనగా శనివారం భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మను దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అరికెల్ల తిరుపతిరావు మాట్లాడుతూ.. ప్రతి భారతీయుడు స్త్రీలను గౌరవించే సాంప్రదాయం ఉందని, ఈ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి ములకలపల్లి మదారి గ్రంధాలయం చైర్మన్ మామిడి పుల్లరావు, విద్యార్థి డివిజన్ నాయకులు ఎండి.బషీర్, సీనియర్ నాయకులు తాళ్ల రవికుమార్, కోటగిరి ప్రమోద్ కుమార్, చాట్ల రవికుమార్, ఎల్వి ఒకటో వార్డు అధ్యక్షులు మామిళ్ల రాంబాబు, 11వ వార్డు అధ్యక్షులు ఒగ్గు రమణ, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు చారి, మాజీ మహిళా మండల అధ్యక్షులు ఎండి.ముంతాజ్, ఈర్ల భారతి, మాదాసు సాయికుమారి, మైనార్టీ ప్రధాన కార్యదర్శి మైదులి బేబీ, జాగృతి, అధ్యక్షురాలు పద్మప్రియ, ఉగ్గు అనురాధ, సత్యవేణి, మాజీ కనకదుర్గమ్మ చైర్మన్ సీతామహాలక్ష్మి, రమాదేవి, లక్ష్మి పాల్గొన్నారు.

# బోధన ఉపకరణాల ప్రదర్శన మేళ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

స్థానిక భద్రాచలం మదర్ థెరిసా బిఎడ్ కళాశాల నందు ఘనంగా టిఎల్ఎం(టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మేళ నిర్వహించారు. ఛాత్రోపాధ్యాయులు అందరూ తమ బోధన సంబంధ లెర్నింగ్ మెటీరియల్‌ను ప్రదర్శిస్తూ వాటి ప్రత్యేకతలు, బోధన ఉపకరణాల ప్రదర్శన వల్ల విద్యార్థులకు చేకూరే లాభాలను వివరిస్తూ సబ్జెక్టుల వారీగా ప్రదర్శించారు. భౌతిక సంబంధ ఉపకరణాలు జీవశాస్త్ర సంబంధం ఉపకరణాలు అత్యంత ప్రభావితంగా ఉండి, వచ్చిన అతిధులను అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకులం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగయ్య, ఉపాధ్యాయులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయుటకు సహకరించిన బిఎడ్ కళాశాల అధ్యాపకులను, ప్రిన్సిపాల్‌ని కళాశాల చైర్మన్ తోటమల్ల వెంకటరమణ అభినందించారు.



## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాదయాత్రపై సన్నాహక సమావేశం



**బోనకల్, మార్చి 11, ప్రభాతవార్త :** పార్టీ తెలంగాణ ఇన్‌చార్జీ మాణిక్‌రావు ఠాక్రే ఆదేశానుసారం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అధిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేపట్టే హాత్ సే హాత్ జోడో పాదయాత్రపై మండల కాంగ్రెస్ గాలి దుర్గారావు అధ్యక్షతన సన్నాహక సమావేశం మండల కాంగ్రెష్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జీ మధిర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైదెల్లిపురం సర్పంచ్ పులిబండ్ల చట్టిబాబు పాల్గొని భట్టి విక్రమార్క చేయనున్న పాదయాత్ర గురించి నాయకులకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు, రాహుల్‌గాంధీ సందేశాన్ని ప్రతి గడప గడపకు తీసుకుని వెళ్ళి తెలంగాణలో కాంగ్రెష్ పార్టీని బలోపేతం చేయడానికి ఏఐసీసీ జనరల్ సెక్రటరీ తెలంగాణ ఇన్‌చార్జీ మాణిక్రావు ఠాక్రే సీఎల్పీ నేత భట్టి విక్రమార్కని పాదయాత్ర చేయాలని కోరడంతో పాదయాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో భట్టి విక్రమార్కతో పాదయాత్రలో నడిచేందుకు ఆసక్తి గల యువతను మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి అనేక అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, మొదటిసారి పాదయాత్ర ప్రారంభం రోజు పాల్గొనేందుకు మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులను భారీ సంఖ్యలో పాల్గొనేట్లు చూడాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్‌కుమార్, సీనియర్ నాయకులు దారెల్లి సుందర్‌రావు, బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు మరీద్ శ్రీను, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనే ధ్యేయం: చేడే

### 14న రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయండి...



**బోనకల్, మార్చి 11, ప్రభాతవార్త :** బోనకల్ మండల ఆర్యవైశ్యల ప్రముఖులు మాట్లాడుతూ... ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం ఈ నెల 14న ఖమ్మం ధర్నాచౌక్‌లో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఒకరోజు రిలే నిరాహారదీక్ష చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని శనివారం పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆర్యవైశ్యులకు 2018 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీ మేరకు తక్షణమే ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆర్యవైశ్యులకు 2018 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీ మేరకు తక్షణమే ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి రూ. వెయ్యి కోట్లు నిధులను కేటాయించాలని, రాష్ట్ర జనాభాలో 35లక్షల మంది ఆర్యవైశ్యులు ఉన్నారని వారిలో అనేకమంది పేదుల , మధ్య తరగతి వారు ఆర్ధిక ఇబ్బందులతో మగ్గుతున్నారని, ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధి కోసం తాము మూలస్తంభంగా ఉన్నామని, వారికి ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారు తెలిపారు. ఆర్యవైశ్యుల ఆశయ సాధనకోసం ఎంతటి ఉద్యమానికైనా వెనుకాడబోమని అన్నారు. ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకునేందుకు తాము నిద్రపోయి, నిద్రగపోనివ్వమని, ముఖ్యమంత్రి ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. వెయ్యి కోట్ల నిధులతో పూర్తి చట్టబద్దత కల్పించి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైరశ్య కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్యవైవ్య అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు, కార్యదర్శి కలవల లక్ష్మీనారాయన, కోశాధికారి గుర్రం పూర్ణ చంద్రరావు, జిల్లా కార్యదర్శి పల్లపోతుల గోపి, రంగా జనార్దన్, తుమ్మలపూడి శ్రీను, మిరియాల రవి, వెచ్చ సీతారాములు, చెడె సాయిబాబా, తల్లాకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన మొక్కజొన్న పంట కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



**బోనకల్, మార్చి 11, ప్రభాతవార్త :** ఎండిపోయిన మొక్కజొన్న పంట కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, వెంటనే సాగర్ నీళ్ల విడుదల చేయాలని ఖమ్మం జిల్లా బోనకల్ మండల పరిధిలోని ఆళ్ళ పాడు గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఎండిపోయిన మొక్కజొన్న పంటలను రైతులతో కలసి శనివారం పర్యటన చేశారు. ఈ సందర్భంగా రైతులు సాగర్ నీళ్ల మీద ఆధారపడి మొక్కజొన్న పంటలు వేసుకోవడం జరిగింది. ఈ మొక్కజొన్న పంట కంకి దశలో సాగర్ నీళ్ల అందక ఎండిపోయినాయి. గత వారం రోజులుగా సాగర్‌నీటి కోసం అనేక ప్రయత్నాలు చేసి నిరాహార దీక్ష రైతులతో కలిసి చేసి ఒక హామీ తీసుకోవడం జరిగింది హామీ పూర్తి స్దాయిలో నెరవేరక పంట పోలాలు తడవక పూర్తి స్దాయిలో ఎండిపోయినాయి. ఎండిపోయిన కౌవులు రైతులను ప్రభ/త్వం ఆదుకోవాలని ఎండిపోయిన మొక్కజొన్న పంట రైతులు 50 ఎకరాల పాటు పూర్తిస్దాయిలో ఎండిపోయి రైతులు దీనస్దితిలో ఉన్నారు. ఆ రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం తక్షణమే ఎన్ఎస్పీ అధికారులు వ్యవసాయ శాఖాదికారులు ఎండిపోయిన మొక్కజొన్న పంట రైతులను గుర్తించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. రైతులు మొక్కజొన్న పంట కోసం దున్నేటువంటి ఎద్దులను కూడా అమ్ముకొని ఇంట్లో బంగారం తాకట్టు పెట్టి కౌలుకు తీసుకొని ఆ పంట చేతికి రాక నష్టపోయినటువంటి మొక్కజొన్న పంట రైతులను ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సర్పంచ్ మర్రి తిరుపతిరావు రైతులు డిమాండ్ చేస్తామన్నారు. ఈ పర్యటనలో భాగంగా 20మంది రైతులు పూర్తిస్దాయిలో నష్టపోవడం జరిగింది. నీళ్ళు ఇవ్వకపోవడం వలన ఈ రైతులకు నష్టం జరిగిందని ఆళ్ళపాడు గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు అన్నారు.

## సంజయ్ నోరును అదుపులో పెట్టుకో

### బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



**కొండమల్లేపల్లి ,మార్చి11,ప్రభాతవార్త:** బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోకపోతే మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని కొండమల్లేపల్లి జెడ్‌పిటిసి పసునూరి సరస్వతమ్మ హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసన వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. జెడ్‌పిటిసి సరస్వతమ్మ మాట్లాడుతూ మహిళలను గౌరవించలేని అధ్యక్షుడు అని, ఇలాంటి దౌర్భాగ్య స్థితి బిజెపి పట్టిందని విమర్శించారు. రోజురోజుకు బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆధరణతో బిజెపి నాయకులకు మతి భ్రమించి మాట్లాడుతున్నారని , త్వరలో బిజెపి పార్టీకి ప్రజలే పాడె కట్టె రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. కవితకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేసాని లింగారెడ్డి, ఉప సర్పంచ్ గంధం సురేష్, కందూర్ కళావతి, కార్యదిర్శ బొడ్డుపల్లి ధర్మా, వ సంధ్య, పద్మావతి, లక్ష్మమ్మ, కాలమ్మ, శ్రీదేవి, అలివేలు, బద్దునాయక్, గోవిందనాయక్, తదితరులు పాల్గొన్నారు.




## దేశభవిష్యత్‌కు తరగతి గదే పునాది

**-విద్యార్థుల ఉన్నతికి 'భరత్' సంస్థల కృషి అనన్యం**

**-30వార్షికోత్సవ వీడ్కోలు సభలో 'లింగాల' తదితరులు**



**మధిర,మార్చి 11ప్రభాతవార్త** దేశ భవిష్యత్‌కు అవసరంమైన మానవవనరులను అందించే శక్తి కేవలం తరగతిగదికే ఉన్నదని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాలకమల్‌రాజ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని భరత్ టెక్నోస్కూల్ 30వవార్షికోత్సవ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యాసంస్థల అధినేత శీలంవెంకటరెడ్డి, విద్యాలత, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలత జయాకర్, ఎంపిపి మెండెంలలిత, ఎంఇవో వై.ప్రభాకర్. టివిరెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంగా ఉన్న మధిర పట్టణంలో మూడు దశాబ్దాలుగా పేద మద్యతరగతి విద్యార్థులకు కెజి నుండి పిజి వరకు నాణ్యమైన విద్యనందిస్తూ ఈప్రాంతంలోనే ఒక ప్రత్యేకమైన ఒరవడితో ఎంతోమంది ఉన్నత స్థితికి ఎదిగేందుకు కృషిచేసిన విద్యాసంస్థల అధినేత శీలంవెంకటరెడ్డి దంపతులను, ఉపాధ్యాయులను అభినందించారు. ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఎంచుకుని విద్యనభ్యసించి ఆశయాన్ని సాధించేందుకు శ్రమించాలని లింగాల కోరారు. ఎంఇవో వై.ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశాన్ని ఏకాగ్రతతో వినడం ద్వారా సబ్జెక్టుపై పట్టుసాధించడం వీలవుతుం దన్నారు. ప్రతిభ అనేది ప్రతిఒక్కరిలో ఉంటుందని, దానిని సరైన మార్గంలో సద్వినియోగం చేసుకోవడం ద్వారా అత్యున్నత స్థితికి ఎదగ వచ్చుననని అన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలత, ఎంపిపి లలిత మాట్లాడుతూ క్రమశిక్షణకు విద్యాభోదనకు మారుపేరుగా నిలిచి ఈవిద్యాసంస్థల్లో విద్యాబుద్ధదలు నేర్చుకున్న నాటి విద్యార్థులు ఉన్నత స్థితుల్లోకి ఎదిగి ప్రపంచంలోని అనేక దేశాల్లో స్థిరపడ్డారని, వారి స్పూర్తిగా నేటి విద్యార్థులు కూడా ఎదగాలని ఆకాంక్షించారు. పోటీ ప్రపంచంలో అత్యున్నత స్థాయి విద్యాప్రమాణాలతో విద్యనందిస్తూ మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న యాజమాన్యానికి ,ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కష్టనష్టాలకోర్చి ఈప్రాంతంలోని పేద విద్యార్థులకు విద్యనందించడం లక్ష్యంగా తాము స్థాపించిన భరత్‌విద్యాసంస్థలు వేలమంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాయని, ఇదే మాకు గర్వకారణమని శీలంవెంకటరెడ్డి, విద్యాలత తెలిపారు. ప్రతి ఏడాది ఫలితాల్లో తమ సంస్థల విద్యార్థులు అగ్రబాగాన నిలివడం జరుగుతోందన్నారు. ఈఏడాది కూడా విద్యార్థులు పరిక్షల్లో మంచి మార్కులు సాధించి పాథశాలకు, తల్లితండ్రులకు గుర్తింపుతీసుకురావాలని కోరారు. గత ఏడాది ప్రతిభకనపర్చిన విద్యార్ధులకు జ్ఞాపికలతో అభినందించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చి అలరించారు.

## కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి స్వాధీనం



**మధిర,మార్చి11ప్రభాతవార్త** మధిర మీదుగా భువనేశ్వర్‌నుండి ముంబాయికి వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో శనివారం సుమారు 18కిలోల గంజాయిని మధిర ఎక్సైజ్ సిఐ కె.నాగేశ్వరరావు స్వాధీనం చేసుకున్నారు. మధిర రైల్వే జిఆర్‌పి పోలీసులు, ఎక్సైజ్ జిల్లా టాస్క్‌ఫోర్స్ యంత్రాంగంతో కలిసి రైలులో నిర్వహించిన తనిఖీలలో రెండు సంచులలో 8 ప్యాకెట్లతో నిల్వచేసి తరలిస్తున్న ఎండు గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈకేసుకు సంబంధించి నిందింతులు ఎవరూ దొరకలేదని, కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.




# కవితకు బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి

**- దిష్టిబొమ్మ దగ్ధం**

*కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:*

ఢిల్లీ లిక్కర్ మాఫియా కేసు విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవితకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు యూత్ సభ్యులు పోతురాజు రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కవితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిన్న చేపట్టిన దీక్షలో భాగంగా మాట్లాడిన బండి సంజయ్ ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు సంబంధించి ఇబ్బందికర వ్యాఖ్యలు




చేశారంటూ ఆయన ఆరోపించారు. బండి సంజయ్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెతానతరు. బండి సంజయ్, మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్వర్‌పాషా, ఆలీభాయ్, సందీప్, ఆనంద్ అగర్వాల్, షారూఖ్, సునీల్, సోహైల్, నవీన్, సాయి, ఈశ్వర్, గౌతమ్, సంతోష్‌లు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ఖబడ్దార్... నోరు అదుపులో పెట్టుకో

**- మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ**

*కొత్తగూడెం టౌన్, మార్చి 11 - ప్రభాతవార్త:*



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఖబడ్దార్... నీ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు అంటూ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఫైర్ అయ్యారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. మహిళా దినోత్సవం రోజున ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు అందజేయడం మహిళలను అవమానించడమేనని అన్నారు. ఒక పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని, బీజేపీ పార్టీకి మహిళలపై ఉన్న గౌరవం ఏంటో అర్థమైందన్నారు. ఎక్కువగా దేశంలో బీజేపీ పాలిత ప్రాంతాల్లోనే మహిళలపై దాడులు జరుగుతున్నాయని నీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. వెంటనే నీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, గవర్నర్ కూడా ఒక మహిళగా స్పందించి చర్యలు తీసుకోవాలని, మహిళలను అవమానిసూనత కించపరుస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వెంటనే బండి సంజయ్‌ను అరెస్టు చేయాలని కోరారు.

## బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎడవల్లి

*కొత్తగూడెం టౌన్, మార్చి 11 - ప్రభాతవార్త:*



బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పెద్దతండాలో జరిగిన ఈ పూజల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట సకినాల వెంకటేశ్వరరావు, కొండ వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, రాం నాయక్, దుబ్లో, రూప్లా, రాంకోటి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున తల్లి మృతదేహానికి నివాళులర్పించిన రజాక్

*కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:*

పీవీకే 5 హెడ్ ఓవర్‌మెన్‌గా పనిచేస్తున్న నాగరాజు తల్లి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ రామవరంలోని ఆయన నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఆయన వెంట కూసన వీరభద్రం, చిలక రాజయ్య, గౌస్, కుమార్, రాజేష్, గోపు కుమార్, లింగాల జోసెఫ్, నాగయ్య, శంకర్‌లు ఉన్నారు.



## ఏరియా స్థాయి ఆడిట్ కమిటీ సమావేశం

*కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం కొత్తగూడెం రీజియన్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ వారు కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో నిర్వహించిన తనిఖీలు, వాటి ఆడిట్ రిపోర్టులపై తీసుకోవాల్సిన చర్యల గురించి ఏరియాలోని వివిధ శాఖాధిపతులతో, సంబంధిత అధికారులు, ఉద్యోగులతో ఏరియా స్థాయి ఆడిట్ కమిటీ చర్చించింది. కంపెనీ గైడ్‌లైన్స్‌ను సరైన పద్ధతిలో అన్ని మైన్లు, డిపార్ట్‌మెంట్ వారు పాటిస్తున్నారా లేదా అనే దాన్ని పరిశీలించి మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకొని రావాలనే ఉద్దేశంతోనే దీనిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్‌వోటు జీఎం రమేష్, ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, డీజీఎం రాజశేఖర్, డీజీఎం ఐఈ బీభత్స, సీనియర్ అకౌంటనస్ ఆఫీసర్ ప్రశాంతి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రమేష్, అకౌంట్స్ ఆఫీసర్ నాగేశ్వరరావు, జూనియర్ అకౌంటెంట్ లలిత, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సీనియర్ పీవోలు మజ్జి మురళి, జి.సుధాకర్, దేవదాస్, విజయ్ సందీప్, పీవీకే వెల్ఫేర్ ఆఫీసర్ వారిపల్లి అజయ్, పీఏలు పాల్గొన్నారు.

## కొమరారం, బోడును మండలాలుగా ప్రకటించాలి

*ఇల్లెందు రూరల్, మార్చి 11 - ప్రభాతవార్త:*




కొమరారం, బోడును మండలాలుగా ప్రకటించాలని బొట్టుపెట్టి మహిళలు ఆహ్వానించారు. ఇల్లెందు రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, మహిళలు ఇంటింటా తిరుగుతూ బొట్టు పెట్టారు. 12వ తేదీన కొమరారం నుంచి ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని, ఇల్లెందు ఏజెన్సీ ప్రాంతాలైనటువంటి బోడు కొమరారం ప్రాంతాలు నివసిస్తున్నటువంటి జనాభా ప్రాతిపదికన చూఉసిన ఎకునకవగానే ఉన్నటువంటి ప్రాంతాలు సుధూర ప్రాంతాల నుంచి ఇల్లెందుకు రావడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. వైద్యం, విద్య, వ్యవసాయ సంబంధించినటువంటి సమాచారం సరిగ్గా అందనటువంటి గిరిజన ప్రాంతాలు బోడు కొమరాన్ని వెంటనే మండలంగా ప్రకటించాలని ఎన్డీ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ మోతిలాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## మంగళబోడు గిరిజన కుటుంబాలకు చేయూత

**- హ్యాపి టూ హెల్ప్‌యూ ఫౌండేషన్ సభ్యుల దాతృత్వం**

*చండ్రుగొండ, మార్చి 11 - ప్రభాతవార్త:*



మండలంలోని మద్దుకూరు పంచాయతీ గిరిజన గ్రామమైన మంగళబోడులో గిరిజన కుటుంబాలకు హ్యాపీ టూ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూతనందించారు. మిషన్ ఫర్ ట్రైబ్స్ అనే కార్యక్రమంలో భాగంగా సూట్ కేసులు, దుస్తులు, పిల్లలకు తినుబండారాలు అందించారు. గత 25 సంవత్సరాలుగా ఆ ప్రంతంలో నివసిస్తున్న కొన్ని కుటుంబాలకు వారికి అవసరం ఉన్న పాత్రలను, దుస్తులను, మాత్రలను భద్రపర్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఫౌండేషన్ సభ్యులు తెలుసుకొని వాసిరెడ్డి హనుమంతరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు వాసిరెడ్డి శ్రీధర్ సహాయంతో ప్రజలకు సూట్‌కేసులు, దుస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్, వినయ్, లేంటిల్, మనీష్, రవితేజ, రామకృష్ణ, సుజిత్‌లు పాల్గొన్నారు.






# రాజకీయమంటే సేవ చేయడం... నేను అదే చేస్తున్నాను

**- నెల రోజుల్లో పీహెచ్‌సీని 24 గంటలు వైద్యశాలగా మారుస్తాను**


**- 26న జరిగే మెగా హెల్త్ క్యాంపును జయప్రదం చేయండి**



*సుజాతనగర్, మార్చి 11 - ప్రభాతవార్త:* రాజకీయమంటే ప్రజలకు సేవ చేయడం అని నేను ఇప్పుడు కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలకు జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నానని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. సుజాతనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ నెల 26వ తేదీన సుజాతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్పోరేట్ ఆస్పత్రులు అయినటువంటి కిమ్స్, స్టార్, కేర్ ఆస్పత్రుల వారిచే ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు 12 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. 5 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. హెల్త్ క్యాంపులో ఉచిత కన్సల్టేషన్‌తో పాటుగా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడంతో పాటుగా శస్త్ర చికితనసలు అవసరమైన వారికి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిసానతమని అన్నారు. సుజాతనగర్ పీహెచ్‌సీలో 30 పడకల ఆస్పత్రిగా మార్చడంతో పాటు 24 గంటలు వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ప్రజలు కోరగా నెల రోజుల్లో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు కొత్తగూడెం నియోజకవర్గంలో నాలుగు హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నామన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగేందుకు ఉత్సాహంగా ఉండి సరైన అవకాశాలు అందని యువత కోసం ఏప్రిల్ 8,9 తేదీల్లో ప్రముఖ వక్త గంప నాగేశ్వరరావుచే యంగ్ ఇండియా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ఆదేశిస్తే ప్రజలు దీవిస్తే కొత్తగూడెం నియోజకవర్గంలో పోటీ చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానని అన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఉజ్వల భవిష్యత్తు కోసం జీఎస్ఆర్ ట్రస్టు పనిచేస్తుందని అన్నారు. అనంతరం గ్రౌండ్‌ను పరిశీలించి హెల్త్ క్యాంపునకు అవసరమైన ఏర్పాట్లు, వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆయన వెంట చింతలపూడి రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ బోడా హరినాయక్, ట్రస్టు మేనేజర్లు అంజిబాబు, ప్రభాకర్, జోగారావు, ఉజ్జీవరావు, వర్మ, వినోద్‌లు పాల్గొన్నారు.

## డిస్పెన్సరీల్లో మెడికల్ ఎక్యూప్‌మెంట్ కొత్తగా ఏర్పాటు చేయించాలి

*కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్, జేవీఆర్‌వోసీ డిస్పెన్సరీల్లో మెడికల్ ఎక్యూప్‌మెంట్ కొత్తవి ప్రొవైడ్ చేయించాలని ఏరియా జీఎం జక్కం రమేష్ కోరారు. శనివారం సీఎంవో డాక్టర్ బి.వెంకటేశ్వరరావును కలిసి మాట్లాడారు. ప్రతీ రోజు 50 వేల టన్ను బొగ్గు రవాణా జరుగుతుందని, అందువల్ల ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులందరి ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు పడవద్దని అన్నారు. సీఎంవో సానుకూలంగా స్పందించి త్వరలోనే కావాల్సిన మెడికల్ పరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎస్‌వో రమణారెడ్డి పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*జూలూరుపాడు, మార్చి 11 - ప్రభాతవార్త:*



మండలంలోని మాచినేనిపేట తండాలో శనివారం జరిగిన వివాహ వేడుకలో వైరా ఎమ్మెల్యే లావుడ్యారాములు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులు లహరిక, చందూలాల్‌ను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లకావత్ గిరిబాబు, ఆంగోత్ హరియా తదితరులు పాల్గొన్నారు.

# పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:* ఎన్నికలు సమీపించగానే కొతనత కొత్త పథకాలను ప్రారంభించడం, ఎన్నికలు అయిపోగానే నిధులు మంజూరు చేయకపోవడం తెలంగాణ రాష్ట్రంలో సర్వసాధారణమైందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బహుజన్ శనివారం కార్యక్రమంలో భాగంగా ఆయన పట్టణంలోని వెంకటేశ్వర హిల్స్ కాలనీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2018 ఎన్నికలకు ముందు నానా హంగామా చేసి కొత్త, కొత్త పథకాలు ప్రకటించి నిధులు మంజూరు చేయలేదని గుర్తు చేశారు. నిరుద్యోగ బృతి, పోడు భూములకు అన్ని ఇలా ఎన్నో మాయమాటలు, అసంబద్ధ వాగ్దానాలు ఇచ్చారని ఆరోపించారు. మళ్లీ ఇప్పుడు ఆరోగ్య మహిళా పథకం అంటూ కొత్త నాటకానికి తెరలేపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు వేదింపులపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ కోలా మల్లికా, మునరీ రాణి, మాలోత్ భానుమతి, ఎదునూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.




## ఇఫ్టూ జిల్లా ఏడవ మహాసభను జయపద్రం చేయండి

*చంద్రుగొండ, మార్చి 11 - ప్రభాతవార్త:*



ఈ నెల 12వ తేదీన పాల్వంచలో జరిగే ఇఫ్టూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడవ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ చంద్రుగొండ మండల కేంద్రంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఇఫ్టూ జిల్లా కోశాదికారి ఏదులాపురం గోపాలరావు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు ఉమర్‌లు మాట్లాడుతూ... ఈ వమాసేభలలో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందని, జిల్లాలోని వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇఫ్టూ రాష్ట్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు టి. శ్రీనివాస్, ఆర్.జనార్ధన్, ఎన్డీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అవునూరి మధులు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు ఇనుముల పిచ్చయ్య, రెడ్డిపోగు రవి, నారపోగు రాంబాబు, రాందాస్ రాజు, నూతలపాటి భాస్కర్, అన్వర్ హుస్సేన్, నరసింహారావు, రామారావులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 11 - ప్రభాతవార్త:*



ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని జరిపారు. మహిళలకు కుర్చీలాట, కబడ్డీ తదితర ఆటలను నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. అనంతరం గ్రామస్తులందరూ కలిసి ఎంపీటీసీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో కనకదుర్గ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణ, ఏఎన్ఎం శాంతిప్రియ, గ్రామదీపిక జంగం విజయ, ధనలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ లీడర్ మారబోయిన పద్మ, టీచర్లు పుష్ప, అంజలి, చిన్నాదేవి, విజయలక్ష్మీ, పద్మ, ఆయాలు మణి, పద్మ, మల్లమ్మ, రాంబాయి, ఆశాలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట

**- టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు**

*సుజాతనగర్, మార్చి 11 - ప్రభాతవార్త:* సుజాతనగర్ మండలంలోని మాల బంజర పంచాయతీ పరిధిలోని నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అత్యంత సుందరంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రోశ్చరణలతో ఘనంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తాను పాల్గొనడం తన అదృష్టమన్నారు. కన్నుల పండువగా నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ట, కార్యక్రమాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనేక మంది ప్రజలు తరలివచ్చి కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు.




## కవితపై ఈడి విచారణ అప్రజాస్వామికం

### -బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకులు సయ్యద్ సాబీర్‌హుస్సేన్

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త :**



బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్రం దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పడం ఏమాత్రం సరికాదని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకులు సయ్యద్ సాబీర్ హుస్సేన్ శనివారం ఒ ప్రకటనలో ఆరోపించారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవితను ఈడీ విచారిస్తున్నదని ఇది అప్రజాస్వామికమని పేర్కొన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కక్ష సాధింపులో భాగంగానే కేంద్రం ఇలాంటి ఎత్తుగడలకు తెరలేపుతోందన్నారు. ఇటువంటి చర్యలకు తెలంగాణ సమాజం భయపడదని అన్నారు. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌రాజకీయాలకు పనికిరాని వ్యక్తి అని మండిపడ్డారు. కవితను ఈడీ అరెస్ట్ చేయకుంటే ముద్దు పెడుతుందా అని ఒక మహిళను పట్టుకొని బండి సంజయ్ చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మహిళలను గౌరవించని బీజేపీ వాళ్ళు స్వార్థపు రాజకీయాలకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అంత గమనిస్తున్నారని, సరైన సమయం వచ్చినప్పుడు వారికి బుద్ది చెప్పడం ఖాయమని తెలిపారు.

## డబుల్‌బెడ్‌రూంల వద్ద మంచినీటి సమస్య పరిష్కరించాలి -బీజేపీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండల బీజేపీ నాయకులతో కలిసి శనివారం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు త్రాగునీటి సమస్యను నాయకుల దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ .. డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో నివాసం ఉంటున్న ప్రజలకు కనీస వసతులు కరువయ్యాయని, నాసిరకం నిర్మాణ వల్లన గోడలు, ఫ్లోరింగ్ పలిగిపోవడం జరిగిందని, ఒక్క ఇంటికి కిటికీలు అమర్చకపోవడం దారుణమని తీవ్రంగా ఖండించారు. అంతర్గత రహదారి నిర్మాణాలు చేపట్టాలని, లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కంద్రపు త్రినాధరెడ్డి, బూత్ అధ్యక్షుడు గోర్సా కామరాజు, పొడియం భద్రయ్య, సొంది రామకృష్ణ, సోడి నాగరాజు, కణితి నర్సింహారావు, మడకం చలపతి, పొడియం ముద్దరాజు, కణితి సీత, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

**సారపాక, ప్రభాతవార్త :**



ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వ విప్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపుమేరకు బుధవారం బీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అదేవిధంగా కార్పొరేట్ కంపెనీల బినామీ మోడీకి, నిరంకుశ బిజేపీ ప్రభుత్వానికి మత కలహాలు తప్ప ఏమీ తెలియని గుజరాతి బానిస బండి సంజయ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ .. మహిళల పట్ల బిజేపీ వాళ్ళు అసభ్యకరంగా మాట్లాడడం బాధాకరమని, ఇదేనా మీ సిద్ధాంతం అని, మహిళలు ఇచ్చే గౌరవం ఇదేనా అని మీ కుటుంబాల్లో కూడా మహిళలు ఉన్నారని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఖబర్దార్ బండి సంజయ్ అంటూ మీ పద్ధతి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలు దేశవ్యాప్తంగా మీకు బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, తెలంగాణ ఉద్యమ నాయకులు పొడియం నరేంద్ర, సీనియర్ నాయకులు చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, భూపెళ్ళి నర్సింహారావు, వారాల వేణు, బండారి లక్ష్మీనారాయణ, వెంకటరమణ, సారపాకటౌన్ యూత్ అధ్యక్షులు సోము లక్ష్మి చైతన్యరెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు, సారపాక పట్టణ నాయకులు భారత రాష్ట్ర సమితి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ వాసులకు నెరవేరుతున్న కళ

### -ములకపాడు టూ కొత్తపల్లి బీటీ నిర్మాణ పనులు ప్రారంభం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



గత రెండు దశాబ్దాలుగా ఏజెన్సీ వాసులు ఎదురుచూస్తున్న ములకపాడు టూ కొత్తపల్లి (ఎల్.ఎల్) రోడ్డు నిర్మాణ పనులు గత కొన్ని రోజుల క్రితం ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. కాగా శనివారం ములకపాడు నుండి బీటీ నిర్మాణ పనులను సంబంధిత ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ అధికారులు ప్రారంభించారు. ములకపాడు నుండి కొత్తపల్లి వరకు సుమారు 20 కిలో మీటర్ల మేర రూ.20 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. గత రెండు దశాబ్దాలుగా రహదారి శిథిలావస్థకు చేరుకోవడంతో దుమ్ముగూడెం మండలంలోని అనేక గ్రామాలకు చెందిన ప్రజలు మండల కేంద్రానికి రాకపోకలు సాగించేందుకు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆ ఏజెన్సీ వాసుల ఆందోళన, ప్రజాప్రతినిధుల నిరసన, పత్రికా కథనాలు వెరసి కేంద్ర ప్రభుత్వాలు రోడ్డు నిర్మాణ పనులను నిధులు మంజూరు చేశాయి. రోడ్డు పనులు ప్రారంభం అవ్వడంతో ఆ ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సింగిల్‌రోడ్డుగా ఉన్న ఆ రహదారి డబుల్ రోడ్డుగా నిర్మిస్తుండడంతో రవాణా సౌకర్యం సులభతరం అవుతుంది. మండలంలోని అతిపెద్ద రహదారి అయిన ములకపాడు టూ కొత్తపల్లి రహదారి నిర్మాణం పూర్తి అయితే ఏజెన్సీలోని అనేక గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతుంది. అలాగే సమీప ఛత్తీస్‌ఘడ్ ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు కూడా ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుంది. అలాగే మండలంలోని పర్ణశాలకు యాత్రికులకు కూడా సులభతరం అవుతుంది.

## రాష్ట్ర స్థాయి సోషల్ మీడియా సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర స్థాయి సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ సమావేశం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ది దేవా శనివారం హాజరయ్యారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసీసీ సెక్రటరి రోహిత్‌చౌదరి, తదితర జాతీయ నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో సోషల్ మీడియా తరుపున కనుబుద్ది దేవా హాజరై భవిష్యత్తులో పార్టీ తీసుకోవాల్సిన చర్యలను ఢిల్లీ పెద్దలు తెలిపినట్లు విలేకర్లకు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసాడు.



## ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఆదివాసీ ఎంప్లాయి కే.వీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శనివారం 6వ రోజుకు చేరుకున్నాయి. లక్ష్మీనగరం వర్సెస్ పెద్దనల్లబెల్లి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో లక్ష్మీనగరం టీం విజయం సాధించగా ఆ టీంలోని ఆటగాడు ఉపేంద్రకు మ్యాన్ మ్యాచ్ అవార్డును ఆర్లగూడెం ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు, లక్ష్మీనగరం గ్రామస్తులు పంపన శివరాం, గుడ్ల తాతారావు చేతులమీదుగా అందించారు. మరో మ్యాచ్‌లో మారేడుబాక, ఎర్రబోరు గ్రామాల టీంలు తలపడగా మారేడుబాక టీం విజయం సాధించింది. ఆ టీంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన గోపాలక్రిష్ణ అనే క్రీడాకారుడిని మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఆదివాసేన నాయకుడు కొర్సా నరేష్, ఫెర్టిలైజర్ షాపు యజమాని శ్రీకాంత్ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు మల్లుదొర, ముత్యాల రాథ, సుమన్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష కార్పొరేటర్లంటే అంత చిన్న చూపా ?

**- స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం**

**- ప్రతిపక్షాల డివిజన్‌లో ప్రజల ఓట్లు అడగరా !**

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**



ఖమ్మం ప్రభాతవార్త: ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్‌మెంట ఫండ్ క్రింద 50 కోట్ల రూపాయలను విడుదల చేసిందని అన్నారు. ఆ ఫండ్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్ల అభివృద్ధికి ఉపయోగించాల్సి ఉందని, అందుకు అనుగుణంగా ఆయా డివిజన్ కార్పొరేటర్ల కు అందజేయాల్సి ఉంది. కాంగ్రెస్ కార్పొరేటర్ల డివిజన్లకు, ఇండిపెండెంట్ కార్పొరేటర్ల డివిజన్లకు నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. అభివృద్ధి అంటే అధికార పార్టీ కార్పొరేటర్ల డివిజన్లు మాత్రమే కాదని, అన్ని డివిజన్లు అభివృద్ధి చెందినప్పుడే అసలైన అభివృద్ధి అని అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి ప్రభుత్వం ఎంత మొత్తం కేటాయించిన దాన్ని అన్ని డివిజన్లకు సమానంగా పంచాలనే విజ్ఞత లేదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులపై చిన్నచూపు చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అభివృద్ధి అనేది పార్టీలకతీతంగా ఉండాలే తప్ప డివిజన్ కార్పొరేటర్లు, అధికార పార్టీ వారా కాదా అని చూడకూడదనే సోయి మంత్రికి లేదా అని విమర్శించారు. ఇప్పుడు నిధులు కేటాయించకుండా రేపు ఆ డివిజన్‌లో ఓట్లు ఏ మొఖం పెట్టుకుని అడుగుతారో మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిధుల మంజూరులో ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే మున్సిపాలిటీ కార్పొరేషన్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం 27వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర మాట్లాడుతూ. మంత్రి ఖమ్మం నియోజకవర్గానికి ఎమ్మెల్యేనా లేకపోతే అధికార పార్టీ డివిజన్లకే ఎమ్మెల్యేనా ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఎద్దేవా చేశారు. మేము కూడా ప్రజల చేత ఎన్నుకోబడ్డ వారిమేనని, ఏ పాపం చేశామని ప్రతిపక్షాల డివిజన్లకు ప్రభుత్వ నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. మా డివిజన్ ప్రజల ఆగ్రహానికి గురికాకముందే ప్రతిపక్షాల డివిజన్లకు వెంటనే నిధులు కేటాయించాలని లేదంటే వారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్ దుద్దూకూరి వెంకటేశ్వర్‌రావు, జిల్లా మైనార్టీ నాయకులు హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనే ధ్యేయం

**- మార్చి 14న ఖమ్మం ధర్నాచౌక్‌లో రిలే నిరాహార దీక్ష**

**- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వనమా వేణుగోపాల్, గౌరవ సలహాదారులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు**




ఖమ్మం, మార్చి 11 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆర్యవైశ్యులకు 2018 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచ్చిన హామీ మేరకు తక్షణమే ఆర్యవైశ్య కార్పొరేషన్‌రు ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుల వనమా వేణుగోపాల్, గౌరవ సలహాదారు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాఉ మాట్లాడుతూ.. ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం ఈనెల 14న ఖమ్మం ధర్నాచౌక్‌లో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర జనాభాలో 35 లక్షల మంది ఆర్యవైశ్యులు ఉన్నారని, వారిలో అనేక మంది పేదలు, మధ్యతరగతి వారు ఆర్థిక ఇబ్బందులతో మగ్గుతున్నారని అన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధి కోసం తాము మూలస్తంభంగా ఉన్నామని, వారికి ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారు తెలిపారు. ఆర్యవైశ్యుల ఆశయ సాధనకోసం ఎంతటి ఉద్యమానికికైనా వెనుకాడబోమని అన్నారు. ముఖ్యమంత్రి ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటలకు కట్టుబడి వెయ్యికోట్ల నిధుతో పూర్తి చట్టబద్ధత కల్పించి తెలంగాణ రాష్ట్ర ఆర్యవౌశ్య కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దైవాన్ని నమ్మేవారని, ఇచ్చిన మాటకు కట్టుబడే తత్వం కలిగిన సీఎం ఆర్యవైశ్యులకు పది జిల్లాల్లో కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని రిలే నిరాహారదీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు గోళ్ల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుమ్మడివెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాశెట్టి వరప్రసాద్, కార్య నిర్వాహక అధ్యక్షుఉ వెల్లంపల్లి వెంకట సుబ్బారావు, సభ్యులు కొంకిమళ్ల మృత్యుంజయరావు, వెంపటి జగదీష్ అవోపా కృష్ణమూర్తి, విన్నమూరి సుబ్బారావు, బూర్ల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శ్రేణులు ఆధ్వర్యంలో బండి దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 11, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యాలను నిరసనగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం నియోజకవర్గం కేంద్రంలో ఖమ్మం బీఆర్ఎస్ నగర పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఖమ్మం నగరం ఇల్లందు క్రాస్ రోడ్ సర్కిల్ నందు పెద్ద ఎత్తున ఆందోళన శనివారం నిర్వహించారు. తొలుత రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయం నుండి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఇల్లందు సర్కిల్ నందు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసనలో మేయర్ పునుకొల్లు నీరజ, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి వ్యాఖ్యాలకు చోటు లేదు. సంజయ్ అధ్యక్షుడు అయ్యాక రాజకీయ విలువలు పడిపోయామన్నారు. ఈ కేసులకు భయపడమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్లు రావూరి కరుణ, అలియా, సరస్వతి, విజయనిర్మల, తోట ఉమరాణి, మాటేటి అరుణ, గజ్జెల లక్ష్మీ,చ రాపర్తి శరత్, వలరాజ్, నాయకులు తోట రామారావు, తోట వీరభద్రం, శోభారాణి, షకినీ, కొల్లు పద్మ, తార రమాదేవి, తాజుద్దీన్, దేవభక్తుని కిషోర్, బొమ్మెరచ రాంమూర్తి, కన్నం ప్రసన్న, రాంమోహన్, ముక్తార్, ముజాహీద్, నెమలి కిషోర్, మాటేటి కిరణ్, వంకుడోత్ సురేష్, రహీమ్, షంషుద్దీన్, ఈ బిక్షం, ఉస్మాన్, సైదారావు, తీగల నర్సింహారావు, బి నాగేశ్వరరావు, వీరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# చలివేంద్రంను ప్రారంభించిన ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం, మార్చి 11 ప్రభాతవార్త:



స్థానిక బైపాస్‌రోడ్ ప్రాంతంలో తారకరామ ఆటోనగర్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి చలివేంద్రాన్ని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండాల కృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సొసైటీ వారిని ఈ సందర్భంగా అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రామారావు, సొసైటీ అధ్యక్షులు మహంకాళి మల్లిఖార్జునన, ఫోర్ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేసగాని రవి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న, ఆయా సంఘాల నాయకులు మట్టా భీమయ్య గంగవరపు శ్రీనివాస్, పాషా, లక్ష్మణరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న ఉచిత నేత్ర వైద్య శిబిరం

భద్రాచలం ప్రభాతవార్త: ఈనెల 13న సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు భద్రాచలం పట్టణంలో పాత ఎల్ఐసీ ఆఫీసు ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో శరత్ మ్యాక్సీ విజన్ ఐ ఆసుపత్రి వరంగల్ వైద్యులచే ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిసున్నట్లు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రం ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు, కోల్ మైన్ పెన్షనర్స్, హెల్త్ కార్డు కలిగిన వారందరూ అర్హులని, పరీక్షలు అనంతరం శుక్లాలు కలిగిన వారిని ఆసుపత్రి వారి వాహనంలో వరంగల్ తీసుకువెళ్లి ఆపరేషన్ చేసి తిరిగి భద్రాచలం కార్యాలయం వద్ద దింపుతారని వీరికి ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించి ఉచితంగా మందులు కూడా ఇస్తారని తెలిపారు. ఈ కేంద్రంకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డును తప్పనిసరిగా తీసుకు రావాల్సి ఉంటుందని సూచించారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్‌వీ ప్రసాద్, కోశాదికారి డి.కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు వై.మంగయ్య, నాళం నాగేశ్వరరావు, సుబ్బయ్య చౌదరి, శివప్రసాద్, కృష్ణరావు, బద్రినాథ్, మాదిరెడ్డి, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకర స్థితిలో గుండ్ల వాగు ప్రాజెక్ట్ తూములు

గోవిందరావుపేట ప్రభాతవార్త:
గోవిందరావుపేట మండలంలోని గుండ్లవాగు ప్రాజెక్టు తూములు అత్యంత ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. తూముల ప్రాంతంలో లాక్‌ల పైభాగంలో వేసిన ఐరన్ షీట్ రేకులు తుప్పు పట్టి కూలిపోయే దశలో ఉన్నాయి. అక్కడకు వెళ్లి తూములను పరిశీలించేందుకు వెళ్లిన ప్రజలు, అధికారులు కూడా జంకుతున్నారు. ఎక్కడ కూలిపోతుందోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ చూస్తూ వెళ్ళిపోతున్నారు. అప్పుడేప్పుడో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో మండలంలోని కర్లపెల్లి గ్రామం శివార్లు గుండ్లవాగుపై ఈ ప్రాజెక్టు నిర్మించారు. పూర్తిగా మట్టి కట్టతో నిర్మితం కావడంతో ప్రాజెక్ట్ ఉధృతికి కట్టతెగి భారీ నష్టం సంభవించింది. తరువాత ప్లాన్ మార్చి సిసి కట్టడంతో నిర్మించారు. అయినా ఇప్పటివరకు దీనికి పంట కాలువలు లేకపోవడం తైబందీగా రెవెన్యూ పరిధిలోకి చేర్చకపోవడంతో నీటిపారుదల శాఖ పూర్తిగా బాధ్యత రాహిత్యంతో వ్యవహరిస్తోంది. ఒక సిస్టం ప్రకారం నీటి వినియోగం లేకుండా పోయింది. షట్టర్ రాడ్‌లు వంగిపోయాయి. తలుపులకు వాడిన రేకు తుప్పుబట్టి తూట్లు బడి నీరు లీకేజీల రూపంలో బయటకు వెళ్ళిపోతోంది. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు కళ్ళు తెరిచి చూసి ప్రాజెక్టు పరిస్థితిని అంచనా వేసి మరమ్మ త్తులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ ప్రాజెక్టు కింద అంత గిరిజన రైతులే ఎక్కువ శాతం వరి మరియు ఇతర పంటలను సాగు చేసుకుంటునానరు.



నీరు ఇలా వస్తది అలా అవుతది లీకేజీల వల్ల చాలా నీరు వృధాగా పోతుంది. ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం శ్రద్ధ పట్టి లీకేజీలను అరికట్టినట్టయితే ప్రాజెక్టు నిర్మించిన లక్ష్యం నెరవేరుతుంది. ఈ ప్రాజెక్టుపై సరైన బాధ్యత లేకపోవడం వల్ల ముందున్న పొలాలు పండుతున్నాయి. అయకట్టు చివరిలో ఉన్న పొలాలు ఎండుతున్నాయి. ఇలాంటి పరిస్థితులు ముందు ముందు రాకుండా ప్రాజెక్టు నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలి.

# డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపితే వాహనం స్వాధీనం : సీపీ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన 1904 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ కమబద్ధీకరణకై తీసుకుంటున్న చర్యలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే వాహనదారులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా గత జనవరి మాసం నుండి కమీషనరేట్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనాలు వాహనదారులపై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలన్నారు. లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన శ్రీ నాగులమ్మవారి మహాజాతర

## జనం నుండి వనంలోకి తిరిగి ప్రవేశించిన అమ్మవార్లు

## ప్రజలందరని చల్లగా చూడాలని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన వడ్డెలు, పూజారులు





మంగపేట రూరల్ ప్రభాతవార్త:
మంగపేట మండలం వాగ్గొడుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా జరిగిన శ్రీ నాగులమ్మ మహాజాతర శ్రీ నాగులమ్మ, సడాలమ్మ అమవార్ల వన ప్రవేశంతో ముగిసింది. పూజారులు, వడ్డెలు ఉదయం తొమ్మిది గంటల నుండి మూడు గంటల వరకు శ్రీనాగులమ్మ అమ్మవారికి, సడాలమ్మ అమ్మవారికి రహస్య పూజలు జరిపి, శ్రీ నాగులమ్మ అమ్మవారిని గండొర్రె గుట్టకు ప్రధాన పూజారులు బాడిశ రామకృష్ణ స్వామి, నాగ రమేష్‌లు డోలు వాయిద్యాల నడుమ సాగనంపగా, సడలమ్మ అమ్మవారిని పూజారలు, వడ్డెలు పూజలు జరిపి యెర్రట్టల గుట్టకు సాగనంపారు. వడ్డెలు, పూజారులు పంటలు బాగా పండాలని, ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు కలగకుండా, ప్రజలు ఎలాంటి మహమ్మారి వ్యాధుల భారిన పడకుండా అందరికీ మంచి జరగాలని వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.

### శ్రీ నాగులమ్మ అమ్మవారికి ప్రముఖులు పూజలు

జాతర చివరి రోజు అమ్మవారి దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులతోపాటు రాజుపేట గ్రామానికి చెందిన పురా ప్రముఖులు యడ్లపల్లి నరసింహారావు, తుమ్మల ముఖర్జీ, కర్రీ శ్రీను, రాఘవరెడ్డి, కర్రీ శ్యాంబాబు, మలికంటి శంకర్, గంగర్ల రాజారత్నం, వసంత రెడ్డి, నిమ్మగడ్ల ప్రవీణ్, బండ్ల మధుబాబు, వెంకట రమేష్‌తో పాటు గిరిజన సంఘాల నాయకులు, టిడబ్ల్యూటియు రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణప్రసాద్, ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంకిడి బుచ్చయ్య, ములుగు జిల్లా టిడబ్ల్యూటియు ప్రధాన కార్యదర్శి జబ్బా రవి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కొమరం నర్సయ్య, మంగపేట మండలం టిడబ్ల్యూటియు మండల అధ్యక్షుడు కొమరం మాధవరావు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.



### జాతర విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

ఐదు రోజులపాటు జరిగిన నాగులమ్మ మహాజాతరకు సహకరించిన కుల పెద్దలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పోలీస్ శాఖ వారికి, గ్రామపంచాయతీ సిబ్బందికి, పాత్రికేయులకు, ఎలక్ట్రానిక్ మీడియా, శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ సభ్యులకు, జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి శ్రీ నాగులమ్మ జాతర ఆలయ కమిటీ పూజారులు, వడ్డెలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారులు, వడ్డెలు మడకం లక్ష్మయ్య, సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కుర్సం నరేష్, కారం రాజేష్, బాడిశ నవీన్, చౌలం భవాని, కొర్స శ్రీకాంత్, ముయబోయిన శివ, కారం రమాదేవి, సోడి శివనాగేశ్వరి, మడకం సుప్రజ, కుల పెద్దలు, కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వరరావు, శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, గట్టిపల్లి అర్జున్, కొమరం రవి, కనుకుంట్లన నాగరాజు, చిట్యాల శేఖర్ పాల్గొన్నారు.

# నేషనల్ స్కాలర్‌షిప్‌కు ఉప్పరపల్లి విద్యార్థులు





చెన్నారావుపేట, మార్చి 11, ప్రభాతవార్త
మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు నేషనల్ స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్ స్కాలర్‌షిప్ ఇన్‌చార్జి పాఠశాల ఉపాధ్యాయులు పిన్నింటి బాలాజీ రావులు తెలిపారు. ఇటీవలే నేషనల్ నీట్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు పాఠశాల విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఇందులో కల్లెపు సాత్విక్, వెలిదే ఆకాష్ అనే ఇరువురు విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపిక కాగా విద్యార్థులకు కేంద్రం ప్రభుత్వం ద్వారా రూపాయలు వెయ్యి చొప్పున నాలుగు సంవత్సరాల పాటు వారి యొక్క వ్యక్తిగత ఖాతాల్లో జమ అవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న తమ పాఠశాల విద్యార్థులు ఇలా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం ఎంతో గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన వసతులు నాణ్యమైన విద్య అందుబాటులో ఉన్నాయన్నారు. ఇలాంటి వాటిని పేద విద్యార్థులు వినియోగించుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. అభినందించిన వారిలో ఉపాధ్యాయులు ఉమారాణి, రమణారావు, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, ఉదయ్‌కుమార్, మాధవి, మమత, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా సెషన్స్ న్యాయమూర్తి నారాయణ బాబు జూనియర్ సివిల్ జడ్జ రామచంద్ర రావు





మల్హార్‌రావు, మార్చి 11, ప్రభాతవార్త
విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఉన్నత లక్ష్యంతో చదువులో రాణించాలని జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి నారాయణ బాబు, జూనియర్ సివిల్ జడ్జ రామచంద్ర రావు అన్నారు. శనివారం మండలంలోని దుబ్బపేట గ్రామ పరిధిలో ఉన్న కస్తూరిబా గాంధీ వసతి గృహంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయిన న్యాయ మూర్తులు మాట్లాడుతూ..విద్యార్థులకు చదువుకునే సమయంలోనే ప్రాథమిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యా హక్కు చట్టం, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన తదితర చట్టాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, నోట్ బుక్‌లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్, మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాథ యాచకుడికి సపర్యలు

శాలిగౌరారం, మార్చి 11 ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి ఇక్కడికి గాడి తప్పి వచ్చినన ఒక అనాథ వ్యక్తికి శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సపర్యలు చేశారు. శాలిగౌరారం మార్కెట్‌లో నెత్తి, గడ్డం, చిరిగిన దుస్తులతో యాచకుడిగా తిరుగుతున్నాడు. ఎక్కడ పడితే అక్కడ తింటూ అనాథగా సంచరిస్తున్నాడు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ వారు అతడిని చేరదీసి గుండు చేపించి నూతన వస్త్రాలు ధరింపజేశారు. అనంతరం పండ్లు, స్వీట్లు పెట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు బచ్చు ఆంజనేయులు, సభ్యులు చిర్రబోయిన శ్రీనివాసులు, వడ్లకొండ భిక్షం, స్థానికులు కంది మహేష్, బొల్లికొండ గణేష్, గోదల శేఖర్‌రెడ్డి, మోదాల మల్లేష్, బీసు యాదగిరి, ఆకవరం నవీన్‌కుమార్, పడల వెంకన్న, కంది నరేష్, బొల్లికొండ సందీప్, తాండరీ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఔషదాలపై జీఎస్టీని రద్దు చేయాలి

నల్లగొండ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త




కేంద్రంలోని ప్రధాని మోదీ బడా కార్పోరేట్ శక్తులకు రాయితీలను ఇస్తున్నారే తప్ప మధ్య తరగతి, సామాన్య ప్రజలకు అవసరమైనటువంటి మందులపై అధిక జీఎస్టీ విధించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే మందులపై విధించిన జీఎస్టీని రద్దు చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మల్లు స్వరాజ్యం నగర్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా సంఘ జెండాలను ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి యూనియన్ నాయకులు పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ అదానీ, అంబానీలు దేశ ప్రధాని మోదీకి మంచి మిత్రులన్నారు. అదాని కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపి బ్యాంకుల నుండి తీసుకున్న లక్షల కోట్ల రూపాయలు తిరిగి కట్టించాలని డిమాండ్ చేశారు. దేశంలో మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత బడా పెట్టుబడిదారులకు, కార్పోరేట్ సంస్థలకు దాసోహమై దేశ సంపదను దోచి పెడుతున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను దేశ సంపదను దాసోహం చేస్తూ కోట్ల సంపదను బిజెపి ప్రభుత్వం అదానీకి దోచిపెడుతున్నారని విమర్శించారు. నిరంతరం దేశ భక్తితో మాట్లాడే మోదీ దేశ ప్రజలపై పెనుభారాలు మోపుతూ దేశ సంపదను కొంత మందికి దోచిపెట్టడం దేశభక్తా అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి, రైతు రంగానికి నిధుల ఊసే లేదన్నారు. పెట్టుబడిదారీ, కార్పోరేటర్లకు లక్షల కోట్లు కేటాయించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి ఈడీ, సీబీఐలు భజనలు చేస్తున్నాయని విమర్శించారు. దేశ లౌకిక విధానాలకు బిజెపి, ఆర్ఎస్ఎస్ తూట్లు పొడుస్తున్నాయని పేర్కొన్నారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడతూ ఔషదాలపై జీరో జీఎస్టీని చేయాలన్నారు. మందుల ధరలను తగ్గించి ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భానుకిరణ్, ప్రధాన కార్యదర్శి రాజుభటల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్, విద్యాసాగర్, నాగేశ్వరరావు, సునీల్, దేబా శిష్‌రామ్, నిరంజన్, రమేష్, సుధాకర్, స్వామి, సాయిరాం, నరేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కవితకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి

నాంపల్లి, మార్చి 11 ప్రభాతవార్త



బిఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితపై అనుచిత వా ్యఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాంపల్లి సత్_య్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ మహిళా ప్రజాప్రతినిధిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అభ్యంతరకరం, అవమానకరమన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్య, కోశాధికారి గౌరీ కిరణ్, అద్దుళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

నల్లగొండ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం స్థానిక గడియారం సెంటర్‌లో బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మహిళా నాయకురాలు మలె శరణ్యారెడ్డి మాట్లాడుతూ హిందు సంస్కృతి గురించి తామే గుత్తేదారులమని చెప్పుకునే బిజెపి అధిష్టానం బండి సంజయ్‌ను వెంటనే పార్టీ నుండి డిస్మిస్ చేయాలని, ఎంపి పదవికి రాజీనామా చేయించాలన్నారు. లేని పక్షంలో యావత్ మహిళా లోకం తిరగబడుతుందన్నారు. బిజెపి చేస్తున్న అన్యాయాలను ఎదురిస్తే కేసులు పెడతారా? ఎన్ని కేసులు పెట్టినా ఉద్యమ నేపథ్యం నుండి వచ్చిన తాము భయపడేది లేదని, బిజెపితో ఏదైనా తేల్చుకోవడానికి బిఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. ఈడీ ఏమి చేసేది బిజెపి నేతలకు ముందే ఎలా తెలుస్తుందని, బిజెపి చేతులో దర్యాప్తు సంస్థలన్నీ కీలుబొమ్మలుగా మారాయని, ఉద్యమ చరిత్ర కలిగి సుదీర్ఘ కాలం పాటు అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమ నేత కడుపున పుట్టిన కల్వకుంట్ల కవితపై మరోమారు అవాకులు చవాకులు పేలితే మేము కన్నెర్ర చేస్తే ఆ మంటల్లో మాడి మసి అవడం ఖాయమన్నారు. గర్వంతో మాట్లాడితే కేంద్రంలో బిజెపిని గద్దె దించడం ఖాయమని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. కేంద్రంలో మంత్రులు వేల కోట్ల రూపాయలు కుంభకోణాలు చేస్తూ దేశాన్ని దోచుకుంటున్నారని బిఆర్ఎస్‌ను స్థాపించి జాతీయ స్థాయిలో ఎదుగుతున్న కెసిఆర్ కూతురు కవితపై అక్రమ కేసులు బనాయించారన్నారు. బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనపర్తి జ్యోతి, సింగం లక్ష్మి, సంకు ధనలక్ష్మి, మామిడి పద్మ, దుబ్బ రూప, ఆయా మండలాల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాళ్లు, కొప్పు విమలమ్మ, కొండ్ర స్వరూప, మర్రి రేణుక, గాలి రాధిక, జయమ్మ, రుక్మిణి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# గాజుల సైదమ్మకు రాష్ట్ర ఉత్తమ మహిళా అవార్డు



శాలిగౌరారం, మార్చి 11 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల పరిధిలోని భైరవునిబండ బాప్టిస్టు చర్చి ఫాస్టర్ గాజుల సైదమ్మ రమేష్‌కు రాష్ట్ర మహిళ ఉత్తమ అవార్డు దక్కింది. మహిళా దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్‌లోని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ ఫాస్టర్స్ అసోసియేషన్(ఉమెన్స కమిటీ) ఆధ్వర్యంలో మిలీనియం మెథడిస్టు చర్చిలో రాష్ట్ర ఉత్_మ అవార్డు ప్రధానోత్సవంలో భాగంగా సైదమ్మకు ఐపీఎస్ పరిమళ హన్ నూతన్, షెబారిణి సురేష్, సిస్టర్ సీహెచ్. హేమలత చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీయుసీపీఎ ఫాస్టర్ గోనె సల్మాన్ ఆధ్వర్యంలో అవార్డు సన్మానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గాజుల సైదమ్మ, రమేష్ మాట్లాడుతూ తాను చేసిన సేవలకు అవార్డు దక్కడం ఆనందంగా ఉందన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నల్లగొండ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త



విటి కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నల్ల గొండ పట్టణ, మండలం, తిప్పర్తి, మాడుగులపల్లి మండలాలకు చెందిన 117 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి ,్ర, షాదీముబారక్ పథకాల కింద మంజూరైన రూ. 1,17,13,572 విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడపిల్ల పుట్టిన నాటి నుండి పెళ్లి వరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారికి మేనమామలాగా అండగా ఉంటున్నాడన్నారు. అదే విధంగా ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకున్న వారికి పట్టణానికి చెందిన 179 మందికి 508 జీవో ప్రకారం, 59 జీవో ప్రకారం ముందుకు వచ్చి డబ్బులు కట్టిన పది మందికి రిజిస్ట్రేషన్ పత్రాలను పట్టా సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శరత్ చంద్రారెడ్డి, రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఆయా మండలాల ఎంపీ పీలు, జడ్పీటీసిలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదిత్య పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా...




నల్లగొండ అర్బన్, మార్చి11, ప్రభాతవార్త:

మిర్యాలగూడ రోడ్ నూతన కలెక్టరేట్ దగ్గర గల శ్రీ ఆదిత్య ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించిన విధానం చూపరులను ఆకట్టుకుంది. ఉన్నతాధికారులుగా చేసినవారు తరగతులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల వ్యవహర్త విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అల్వర్చుకొని సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంగా రేవంత్, విద్యాశాఖ మంత్రిగా నిహారిక, గవర్నర్‌గా గణసాయి, కలెక్టర్‌గా చంద్రశేఖర్, డిఈఓ జాగృతి, డివై.ఈఓగా రికీసామ్, యంఈఓగా జి.అజయ్, పాఠశాల యాజమాన్యంగా కీర్తన, స్పందన, హాసిని తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు జ్ఞాపికలను అందజేశారు.

# నేడు కొత్తలింగాలలో వడ్డెర సంక్షేమ సంఘం సమావేశం

కామేపల్లి, మార్చి 11 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం కొత్తలింగాల ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య శనివారం తెలిపారు. సమావేశంలో సంఘ కార్యకలాపాలను సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు ఎత్తారి మారయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమలా దేవి, జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని వడ్డెర సంక్షేమ సంఘం ముఖ్య నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# భద్రాద్రి జిల్లాపై వ్యాసాలకు ఆహ్వానం

అశ్వారావుపేట టౌన్, మార్చి 11 (ప్రభాతవార్త):

సాహిత్య సాంస్కృతిక భద్రాద్రి జిల్లా ఉత్సవాలలో భాగంగా జిల్లా వైభవాన్ని తెలుపుతూ వ్యాస రచయితల నుండి వ్యాసాలను కోరుతున్నట్లు జిల్లా కోర్ కమిటీ కన్వీనర్ డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు తెలిపారు. జిల్లా నైసర్గిక స్వరూపం, భౌగోళిక సరిహద్దులు, ప్రాచీనాధునిక చరిత్ర, పురావస్తు కట్టడాలు, కళల వికాసం, పద్య గేయ వచన కవిత్వం, తెలంగాణ ఉద్యమంలో జిల్లా కవుల, కళాకారుల పాత్ర, పర్యాటక ప్రదేశాలు, ప్రాచీన ఆలయాలు, జాతరలు తదితర అంశాలపై వ్యాసాలు రాయాలని అన్నారు. వ్రాయదలచుకున్న వారు 9491357842 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలి




గార్ల, మార్చి11 (ప్రభాతవార్త):

గత 20సంవత్సరాల నుండి పొదుపు సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఐకెపి వివోఎ.లకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం(సిఐటియు) రాష్ట్రనాయకులు సుధాకర్, మౌనిక, అధ్యక్షులు బొల్లఉమా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మంగపతిరావు భవన్ ఆవరణంలో సంఘం నాయకులు సమావేశంలో పాల్గొని రాష్ట్రవ్యాప్తసమ్మెను జయప్రదం చేయాలని మండల కమిటి ఆధ్వర్యంలో పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఈనెల 16, 17, 18వ తేదీలలో జరుగు సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో 18,500మంది వివోఏలు గ్రామస్థాయిలో పనిచేస్తున్నారని, వీరికి గౌరవవేతనంగా 26వేలు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని, ఆరోగ్యభీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు, మరణించిన వివోఏల కుటుంబాలకు 10లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి మోడెంవినోద, రమా, రజిని, ఉమా, చంద్రకళ, స్వప్న, సురేష్, సైదులు, మాంగ్య, విజయ్‌కుమార్, తదితరులున్నారు.

# వివాహ శుభకార్యక్రమంలో పాల్గొన్న కోరం

గార్ల, మార్చి11 (ప్రభాతవార్త):

శనివారం స్థానిక క్రిష్ణతార ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేసిన మాజీ ఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాలోత్ వెంకట్‌లాల్ కుమారుడు మాలోత్ పవన్‌తేజ్ వివాహ శుభకార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచైర్మన్ కోరం కనకయ్య ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులతో కలిసి నూతన వధువరులు మాలోత్ పవన్‌తేజ్ మంజుల,లను అక్షింతలు వేసి దీవించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్, ధనియాకుల రాజకుమారి, పసుపులేటి సుజాత, మన్నేపల్లి సుగుణాదేవి, మండల కోఆప్షన్ సభ్యులు ఖధీర్‌బాబా, కాంగ్రేస్ పార్టీ జిల్లా అద్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చంద్రారెడ్డి, నియోజకవర్గ నాయకులు గుగులోత్ కిషన్, మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, వివిధ రాజకీయపార్టిల నాయకులు కందునూరి శ్రీనివాస్, పానుగంటి రాధాకృష్ణ, గుండా వెంకటరెడ్డి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, యాకూబ్‌పాష, రాజశేఖర్, తదితరులున్నారు.

# బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి

మహబూబాబాద్,నెహ్రూ సెంటర్,మార్చి11,ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కించపరిచేవిధంగా మాట్లాడిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ రాష్ట్ర మహిళాలోకానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని మహిళలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నెహ్రూసెంటర్‌లో బండిసంజయ్ చిత్రపటంపై ఇంకు చల్లి నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఉద్దేశ్యపూర్వకంగా మాట్లాడాడని వెంటనే తన మాటలు వెనక్కితీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, వైస్‌చైర్మన్ ఎండి.ఫరీద్, బొనగిరి గంగాధర్, రఘు, రాజ్‌కుమార్, శంకర్, జున్ను మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి హయాంలోనే రాజకీయ చైతన్యం



కురవి,మార్చి11,ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ హయాంలోనే తెలంగాణలో రాజకీయ చైతన్యం వచ్చిందని టిడిపి మానుకోట పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు అన్నారు. టిడిపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని సుదనపల్లి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ముందుచూపుతో తీసుకున్న నిర్ణయాల ఫలితాలు ఈ రోజు తెలంగాణ ప్రజలు పొందుతున్నారన్నారు. టిడిపి తెలంగాణలో మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆరకమైన తీర్పు తెలంగాణ ప్రజానీకం ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దారావత్ వెంకటేశ్, పెరం వీరస్వామి, రోట్టె లింగయ్య, ఉపేందర్, రవి, రాములు,మనెమ్మ,వెంకన్న, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గొర్లకాపరుల భూముల జోలికోస్తే సహించేది లేదు



కురవి,మార్చి11,ప్రభాతవార్త:

గొర్లకాపరుల భూముల జోలికోస్తే సహించేది లేదని గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ హెచ్చరించారు. శనివారం మండలంలోని కందికొండ గ్రామానికి చెందిన వర్దబోయిన వెంకన్న-కలమ్మలు మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య తమ ఇంటిని కబ్జాచేయడానికి ప్రయత్నించాడని గొర్రెల,మేకల సంఘానికి పిర్యాదు చేయగా వారి కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని కందికొండ గ్రామంలో కోర్టుకేసు పెండింగ్‌లో ఉన్న గొర్లకాపరుల ఇంటిపైకి జేసిబితో వచ్చి వీరంగం సృష్టించి ఇల్లు కూలగొడుతానని దౌర్జన్యం చేసిన మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్యపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత 30సంవత్సరాల నుండి బాధితులు ఆ ఇంటిలోనే నివాసం ఉంటున్నారని ఇప్పుడు పుల్లయ్య వచ్చి ఈ స్థలంపై రైతుబంధు కూడా తీసుకుంటున్నానని, పాస్‌బుక్ కూడా ఉందనడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇంటి జాగపై రైతుబంధు ఎలా ఇస్తున్నారో పరిశీలించి అట్టి పట్టాపాస్‌బుక్కును రద్దుచేయాలని అన్నారు. ఆయన వెంట సంఘం జిల్లా అధ్యక్షుడు పయ్యావుల మల్లయ్య, ఉపాధ్యక్షుడు కొమ్మనబోయిన యాకయ్య తదితరులు ఉన్నారు.




# బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం



అశ్వారావుపేట రూరల్, మార్చి 11 (ప్రభాతవార్త):

మండల కేంద్రం అశ్వారావుపేటలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వాఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆదేశానుసారం బండి సంజయ్ దిష్టిబొమ్మను చెప్పులతో ఊరేగించి అనంతరం స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా మహిళ నాయకులు మాట్లాడుతూ ఒక మహిళ ఎమ్మెల్సీ అనే కనీస గౌరవం లేకుండా అగౌరవంగా మాట్లాడటం సబబు కాదని అన్నారు. మరోసారి ఇలా మహిళల పట్ల అసభ్యకర పదజాలంతో మాట్లాడితే చెప్పు దెబ్బలు కొట్టడానికి ఏ మాత్రం ఆలోచించమని అన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్, రవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎటిఎం జిల్లా సదస్సులకు హాజరైన నాయకులు



దమ్మపేట, మార్చి 11 (ప్రభాతవార్త):

మణుగూరులో జరిగిన ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలకు మండల నాయకులు పలువురు హాజరయ్యారు. శనివారం జరిగిన ఈ సభలో జీవో నెంబర్ 3ని పునరుద్ధరించాలని, చట్ట సభల్లో పెట్టి చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎటిఎ నాయకులు పాల్గొన్నారు.

# చిలకలగండి ఆలయ కమిటీని రద్దు చేయాలి



దమ్మపేట, మార్చి 11 (ప్రభాతవార్త):

వినాయకపురం శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి పాలక మండలి కమిటీని తక్షణమే రద్దు చేసి నూతన పాలక మండలిలో ఆదివాసీలను మాత్రమే తీసుకోవాలని ఆదివాసీ జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో బండారు సూర్యనారాయణ మాట్లాడుతూ మండలం వినాయకపురం చిలకలగండి అమ్మవారి ఆలయ నూతన కమిటీని ఇటీవల ఏర్పాటు చేయగా ఏజెన్సీ నిబంధనలు ఏ మాత్రం పాటించకుండా ఏకపక్షంగా కమిటీని నియమించారని అన్నారు. ఈ కమిటీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తాటి పోతురాజు, వంకా బాబూరావు, రామ్మూర్తి, పోలారావు, కాసిని వెంకటేశ్వరావు, మడకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే ఎజెండాగా ప్రభుత్వ పాలన: రాములునాయక్

## -రూ. 29 కోట్లకు పైగా సొమ్ము లబ్దిదారులకు అందజేత

కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 11

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అబివృద్దే ఎజెండాగా సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తూ పనిచేస్తుందని వైరా శాసనసబ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో శనివారం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీని నిర్వహించారు. మండల తాహాశీల్దార్ శ్రీనివాసరావు అద్యక్షతన జరిగిన సమావేశంలో 26 మంది లబ్దిదారులకు రూ. 26లక్షలకు పైగా చెక్కులను అందజేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి మండలంలో రూ. 20 కోట్ల, 14లక్షల 33వేల 392 రూపాయలను లబ్దిదారులకు వివిధ పథకాల ద్వారా లబ్దిదారులకు అందజేసినట్లు చెప్పారు. మండలంలోని పనిచేస్తున్న అధికారులు సహకరిస్తున్నందువల్లే ప్రభుత్వ పథకాలను అర్హులకు అందజేస్తున్నామన్నారు. తల్లిదండ్రులకు ఆర్దికబారం తగ్గించే క్రమంలో ప్రభుత్వం కల్యాణలక్ష్మీ, వంటి పథకాలను అమలుచేస్తుందన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంతో ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమం మహిళల పరిరక్షణకు ఉద్దేశించిందన్నారు ఎన్నికల హామీల ప్రకారమే రైతులకు రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టితో ఆలోచించి ఎస్‌సి, ఎస్‌టి, బిసి,





మైనార్టీ ఆడపిల్లలకు అన్ని వర్గాల ప్రజలకు అన్నగా ఉంటారని సంక్షేమపథకాలను అమలుచేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా సంతోషంగా సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని సిఎం కోరిక అన్నారు మహిళలు కళ్యాణ లక్ష్మీ డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించు కోవాలన్నారు. అదేవిధంగా తండాలను పంచాయతీలుగా మార్చి వేల కోట్ల రూపాయలతో అబివృద్ది కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నో కష్టాలతో తెలంగాణ ఆవిర్భవించిందని ప్రజా ప్రతినిధులంతా ప్రజాసేవలో మిళితం కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా మార్చేందుకు ఎన్నో అ బి . వ ృ ది ్ద కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. గతంలో అంధకారంలో ఉండే తెలంగాణ నేడు 24 గంటలు ఉచిత విద్యుత్ అందజేస్తున్న ఘనత బిఆర్ఎస్ పార్టీదేనన్నారు. కెసిఆర్ నాయకత్వంలో పనిచేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. నేడు గిరిజన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే క్రమంలో ప్రభుత్వం పదిశాతం రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సిఎం కెసిఆర్ ముఖ్య ల క్ష్యమని పేర్కొన్నారు. అనంతరం లబ్దిదారులతో కలసి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపిడివో చంద్రశేఖర్, ఆర్ఐలు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, తోటకూరి పిచ్చయ్య, దుగ్గినేని శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, బాగం నాగేశ్వరరావు, అడ్డగోడ అయిలయ్య, తోటకూరి రాంబాబు, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్‌పాండ్యానాయక్, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు బూక్యా రంగారావు, సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, పార్టీ మండల మహిళా ఉపాధ్యక్షురాలు బానోతు పద్మావతి, సర్పంచ్‌లు కురసం సత్యనారాయణ, మొగిలి ఆదినారాయణ, బానోతు కుమార్, వట్టం ఉమారాణి, ఎర్రబెల్లి రఘు, వాంకుడోతు నరేష్, తొగర శ్రీను, మర్స కట్ల రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన వరి..రైతు కంట కన్నీరు



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 11

వాగు ప్రవాహానికి నీరు ఉంటుందని నము ్మకుని వరి, మొక్కజొన్న పంటలు సాగు చేసిన రైతులకు కంట కన్నీరే మిగిల్చింది. సింగరేణి మండలంలోని పలు ప్రాంతాలలో అనేక మంది రైతులు ఖరీఫ్ సీజన్ ముగిసాక రబీ పంటగా మొక్క.జొన్న,వరి పంటలను సాగుచే సారు. ప్రధానంగా బుగ్గవాగులో ప్రతి ఏడాది ఏప్రియల్ నెల వరకు వాగు ప్రవహిస్తుండటంతో ఆ నీరును ఆసరాగా చేసుకుని అనేక మంది రైతులు వరితో పాటు మొక్కజొన్న సాగుచేసారు. కాగా బుగ్గవాగు చెరువు కుంటలలో నీరు పూర్తిగా ఇంకిపోవడంతో నేడు ఏపుగా ఎదిగిన వరి, మొక్కజొన్న పంటలకు నీళ్ల లేక బారీ నష్టాలకు గురికావాల్సి వచ్చింది. గోవిందు తండాకు చెందిన సురేష్ అనే రైతు బుగ్గవాగు పక్కన 2 ఎకరాల లో వరి పొలం సాగు చేసారు. రూ. 30వేలకు పైగా పెట్టుబడి పెట్టిన ఆ రైతు బుగ్గవాగులో నీరు లేకపోవడంతో వరిపైరు ఎండిపోవడంతో పశువులను మేపాల్సి న పరిసి ్థతి నెలకొంది. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆర్ది కంగా ఇబ్బందులు పడుతున్నా మద్యకారు, సన్నకారు రైతులకు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంలా రబీలో సాగు చేసిన పంటలకు ఆర్దికంగా నష్టం వాటిల్లటంతో అనేక మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక మొక్క జొన్న సాగుచేసిన రైతులు కంకుల దశలో నీరు లేక ఎండిపోవటంతో ఆర్దికంగా నష్టపోయారు. ప్రభుత్వం బాదిత రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# ఠాగూర్ విద్యాసంస్థల్లో వార్షికోత్సవ వేడుకలు

వైరా, మార్చి11,ప్రభాతవార్త:

స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల, ఠాగూర్ విద్యాలయం వార్షికోత్స వం సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత రవికఉమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణ మేనేజర్, భద్రాద్రి కొత్తగూడెం ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వేల్పుల విజేత, వైరా ప్రాంతీయ మోటార్ వెహికిల్ ఇన్స్ పెక్టర్ బి. శంకర్‌నాయక్ పాల్గొన్నారు. శంకర్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. వేల్పుల విజేత మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఇన్నోవేటివ్ స్కిల్స్ ఏరానవటు చేసుకోవాలని, ఆ దిశగా విద్యార్థులు ఉన్నత





శిఖరాలు అధిరోహించగలరని, అప్పుడు మాత్రమే ఉదోనయగాలు చేయడంతో పాటుగా ఉద్యోగ అవకాశాలు కల్పించే ఎంటర్‌ప్రైనెషిప్ స్కిల్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. క్రమశిక్షణతో నాణ్యమైన విద్యనందిస్తూ రాష్ట్రస్థాయి మార్కులు సాధిస్తున్నందుకు యాజమాన్యాన్ని అధ్యాప కులను విద్యార్థులను అభినందించి రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులకు ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ లకు బహుమతి ప్రధానోత్స వం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేటర్ తాటిపల్లి సుధీర్, విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, జెవివి జిల్లా నాయకులు బి.రామకృష్ణ, మజీద్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

చందంపేట,మార్చి11,ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా చందంపేట మండలంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ఆంధోళకు దిగారు. మహిళలను గౌరవించడం తెలియని అధ్యక్షుడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్బంగా శనివారం బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తెలంగాణ ఆడబిడ్డ ఎమ్మెల్సీ కవిత పై తప్పుడుగా వ్యాఖ్యానించిన బండి సంజయ్‌కుమార్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు.




## పలు కుటుంబాలను పరామర్శించిన ఎంఎల్‌ఏ



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 11

సింగరేణి మండలం కారేపలి ్ల బరత్‌నగర్ కాలనీ, సూర్యతండా గ్రామాలలో శనివారం వైరా శాసనసబ్యులు లావుడ్యా రాములునాయక్ బాదిత కుటుంబాలను పరామర్శించి ఆర్దిక సహాయం అందజయేయడంతోపాటు కుటుంబాలకు భరోసా కల్పించారు. కారేపల్లి భరత్‌నగర్ కాలనీకి చెందిన గంగుల గురప్ప బౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీచర్ కాలనీకి చెందిన గుడుపూడి నాగేశ్వరరావుకు ప్రమాదంలో కాలు విరగటంతో బాదిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్దిక సహాయం అందజేసారు. అదేవిధంగా సూర్యాతండాకు చెందిన ఆంగోతు ఠాగూర్ కూతురు అనారోగ్యానికి గురి కావటంతో పాపను పరామర్శించారు. సూర్యతండా సర్పంచ్ జర్పల శాంతి అచ్చు ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు ఉమాశంకర్, అజ్మీర వీరన్న, ముత్యాల సత్యనారాయణ, అడ్డగోడ అయిలయ్య, బానోతు కుమార్, జర్పల విక్రమ్, యర్రబెల్లి రఘు, తొగర శ్రీను, దేగల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన మదన్‌లాల్



వైరా, మార్చి11,ప్రభాతవార్త:

వైరా మండలం కొండకొడిమ గ్రామంలో వివాహ వేడుకల్లో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ నూతన వధువు నందినిని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, దొంతెబోయిన వెంకటనారాయణ, దొంతెబోయిన గోపియాదవ్, నల్లగొండ నాని, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ గురుకులంలో ఘనంగా 35వ వార్షికోత్సవ వేడుకలు

నాగార్జునసాగర్, మార్చి 11 ప్రభాతవార్త:

జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల పాఠశాల 35వ వార్షికోత్స వం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా బీసీ గురుకుల రీజనల్ కోఆర్డినేటర్ షకీనా హాజరై జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు టీచర్ల బోధనపై ఆధారపడి ఉందని వారు అందించిన విద్యను విద్యార్థులు పూర్తిస్థాయిలో కష్టపడి చదివి ఈ పాఠశాల కళాశాలలకు ఎనలేని కీర్తి ప్రతిష్ట తెచ్చిపెట్టాలన్నారు. రాబోయే భవిష్యత్తుకు పునాది వేయాలని 35 సంవత్స రాల కాలంలో దేశ దేశాలలో నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల కళాశాలల పేరు తరతరాలకు గుర్తుండిపోయేలా అన్ని రంగాల్లో రాణిస్తున్న విద్యార్థులకు ఆమె అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. రేపటి తరానికి మీరే ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు, పూర్వ ప్రిన్సిపాల్ మాదవ్‌రెడ్డి, చక్రపాణి, గోపాల్, శివాజీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో కలిసి ఎండిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి, మార్చి 11, ప్రభాతవార్త

తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాల పరిధిలో సాగర్ ఆయకట్టు రైతులకు సాగర్ జలాలు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి రావడంతో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రైతులతో కలిసి ఎండిన పంటలను పరిశీలించి, ఎన్ఎస్ఫి నీటిపారుదల శాఖ అధికారులను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ నాగార్జునసాగర్‌లో పూర్తి స్థాయిలో నీళ్ళు ఉన్నాయని, ఒక ఎకరం కూడా పంట ఎండకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చినప్పటికీ కాలువ నిర్వహణకు కావాల్సిన నిధులు ఇస్తున్నప్పటికీ ప్రభుత్వాన్ని బదనాం చేయాలని కొంత మంది అధికారులు నీటి పంపిణీ విషయంలో సమన్వయ లోపంతో పంటలు ఎండిపోయే



పరిస్థితి ఏర్పడిందని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండాకాలంలో షట్టర్లు చూడాల్సిన అవసరం ఉన్నప్పటికీ అవి చూడకుండా సీఈతో సహా అధికారులు అందరూ కార్యాలయాలలోనే కూర్చోవడం కరెక్టు కాదన్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని నల్గొండ, ఖమ్మం జిల్లాలోని ఇరిగేషన్ శాఖలోని అధికారుల సమన్వయంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. రెండవ పంటలో లక్షకు పైగా ఎకరాలకు సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎండిన పొలాలను చూపించి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని లేకపోతే రైతులు ఏమి చేస్తారో ఏమో మా చేతుల్లో లేదని అధికారులను హెచ్చరించారు. అలానే ఇరిగేషన్ అధికారులు వరికోతలు అయ్యే వరకు హెడ్ క్వార్టర్‌లోనే ఉండేలా చూడాలని ఫోన్ ద్వారా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి బీఆర్ఎస్ నాయకులు కనగాల వెంకట్రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, కోటగిరి సుధాకర్‌బాబు, కొప్పుల గోవిందరావు తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వారాబంధి వద్దు... నిరంతరాయంగా నీరు విడుదల చేయండి

## సండ్ర వెంకట వీరయ్య

కల్లూరు, మార్చి 11, ప్రభాతవార్త

సాగర్ ఆయకట్టు రైతులు సహా నియోజకవర్గ పరిధిలో రైతులకు పంటలు కాపాడుకునే విధంగా వారాబంధి ఎత్తేసి, నిరంతరాయంగా సాగు నీరు అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కోరారు. కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల పరిధిలోని సాగర్ ఆయకట్టు పరిధిలోని సాగునీరు అందక ఎండిపోతున్న వరి పైరుని, రైతుల విజ్ఞప్తి మేరకు పలు గ్రామాలకు





వెళ్ళి ఎమ్మెల్యే సండ్ర పరిశీలించారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ కార్యాలయంలో ఈఈ లక్ష్మీనారాయణతో ఎమ్మెల్యే సండ్ర ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ డివిజన్ పరిధి జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పై స్థాయి నుంచి కింది స్థాయి అధికారుల వరకు సమన్వయం చేసుకుని నియోజకవర్గ పరిధిలోని సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న అన్ని మండలాల్లో రైతులు పంటలు చేతికొచ్చే వరకు నీటి సరఫరా సక్రమంగా అందేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రాజెక్టుల్లో సాగునీరు పుష్కలంగా ఉన్నా అధికారుల సమన్వయ లోపంతో కొన్ని ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయని, ఇకపై అలా జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. వరి సాగు విస్తీర్ణం ఎక్కువ కలిగిన సత్తుపల్లి నియోజకవర్గంలో వారాబంధి పద్ధతి ఎత్తేసి నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని రాష్ట్ర జల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, సంబంధిత శాఖల అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడారు. రైతులకు ఎలాంటి పంట నష్టం జరగకుండా సాగునీటి సరఫరాకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, జట్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మత్తి గోపాల్, నీలాద్రి ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, రైతులు, నాయకులు బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాసరావు, కనగాల వెంకట్రావు, బీఆర్ఎస్ మండల కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, నాయకులు మేకల కృష్ణ, కాటేపల్లి రజనీకాంత్, పోట్రు కిరణ్, చింతనిప్పు సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పసుమర్తి రాంబాబు, ఎంసి డైరెక్టర్ కట్టా అర్లప్ప, కేతినేని చలపతిరావు, నీలాద్రి డైరెక్టర్ బాణోత్ బాలు, మందడపు అశోక్‌కుమార్, బాణోత్ కృష్ణ, కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరమ్మకు నివాళులర్పించిన నాయకులు

తల్లాడ, మార్చి 11, ప్రభాతవార్త

మండల పరిధిలోని గోపాలపేటకు గ్రామానికి చెందిన పోట్ల వరమ్మ శనివారం అనారోగ్యంతో మతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం తల్లాడ మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, మాచవరపు లక్ష్మణ్‌రావు, తెదేపా మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరావు తదితరులు వరమ్మ పార్థీవదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో నాయకులు పేరసాని వెంకటయ్య, కూచిపూడి రమేష్, గోపాలరావు,



చల్లగుండ్ల కృష్ణ, కొమ్మూరి గోపాలరావు, పేరసాని నాగేశ్వరరావు, సాయినేని వెంకటేశ్వరరావు, కొమ్మినేని రాంబాబు, దొడ్డపిన్ని నాగేశ్వరరావు, నున్నా శ్రీను, రాయల సీతారామారావు, అమరనేని సత్యనారాయణ ఉన్నారు.

## ఎండిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

తల్లాడ, మార్చి 11, ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో నీళ్ళు లేక ఎండిపోతున్న వరి పంటలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం పరిశీలించారు. శనివారం బిల్లుపాడు సమీపంలో రైతులతో పాటు కౌలు రైతులు శుక్రవారం పొలంలోనే ఆందోళన చేసి పంటలను కాపాడాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేయగా ఎమ్మెల్యే ఎండిపోతున్న పొలాలను చూసి కల్లూరు ఈఈతో మాట్లాడి రైతులకు ఇబ్బంది లేకుండా నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఎంపిటిసి రుద్రాక్ష బ్రహ్మంతో పాటు పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.






## వ్యాస రచన పోటీలలో ‘ టాలెంట్ ’ విద్యార్థి ప్రతిభ



సత్తుపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలల టాలెంట్ స్కూల్ విద్యార్థి చక్రపు సహస్ర తృతీయ స్థానం సాధించింది. ఖమ్మంలోని రిక్క బజార్ హైస్కూల్‌లో ఈనాడు వ్యాస రచన పోటీలలో సహస్ర తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా శనివారం ఖమ్మం ఈనాడు యూనిట్ మేనేజర్ శ్రీధర్, ఎడ్యుకేషన్ ఆఫీసర్ రవి కుమార్, సత్తుపల్లి రీజనల్ ఇంచార్జి గాదె నర్సింహారెడ్డిలు విద్యార్థి సహస్రను అభినందిస్తూబహుమతితో పాటు ప్రసంశా పత్రాన్ని అందజేశారు. అదే విధంగా జలదాని తన్మయి శ్రీజ మరియు గరిగంటి మేఘన శ్రీలు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచనందుకు వీరికి ప్రసంశా పత్రాలు అందజేశారు.

## విద్యార్థుల భవిష్యత్‌కు ఉపాధ్యాయులే పునాది

### టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలలో పీవో వెంకటాచారి



సత్తుపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:

విద్యార్థుల విద్యలో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే దానికి ఉపాధ్యాయుల కృషి కీలకమని సింగరేణి ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటాచారి అన్నారు. శనివారం టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు క్రమ శిక్షణ, వారిలో దాగి వున్న టాలెంట్‌ను వెలికితీయడంలో త్రివేణి పాఠశాలకు పెట్టింది పేరని కొనియాడారు. తన ఇద్దరు పిల్లలు ఇద్దరు కూడా ఈ పాఠశాలలోనే చదువుకున్నారని గుర్తు చేసుకున్నారు.

ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు గండికోట రమాకాంత్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అగుణంగా, పోటీ ప్రంపచంలో ధీటుగా త్రివేణి యాజమాన్యం విద్యనందిస్తుందన్నారు. అలాగే కృష్ణవేణి సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతోపాటు సమాజిక స్పృహ, క్రమ శిక్షణ, సత్ప్రవర్తన వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తుందన్నారు. త్రివేణి ప్రత్యేక కరెక్యులంతో విద్యాబోధన చేస్తుందని తద్వారానే జేఇఇ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో తమ విద్యార్థులు రాణిస్తున్నారని అన్నారు. ఈవేడుకలకుహాజరై వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మిరియాల వేణుగోపాల్, ఇంచార్జి వంశీ, వైస్ ప్రిన్సిపల్ పద్మ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

*నేలకొండపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత పైన రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అనుచితంగా వ్యాఖ్యానాలు చేయడాన్ని నిరసిస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు శనివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు బండి సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. అలాగే, ఖమ్మం- కోదాడ ప్రధాన రహదారి పై వారు బైటాయించి నినాధాలు చేస్తూ రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. అనంతరం, బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌ను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ వారు స్ధానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణాలో మహిళలను అవమానపర్చే విధంగా బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ మాట్లాడటం



క్షమించరాని నేరమని ఆయన అన్నారు. తెలంగాణ ఆడబిడ్డ ఎమ్మెల్సీ కవిత పై తప్పుడుగా వ్యాఖ్యానించిన బండి సంజయ్‌కుమార్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి నెల్లూరి లీలాప్రసాదు, పైనంపలి ,, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతు సమన్వయ



సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, ఎంపిటిసి మెంబర్‌లు శీలం వెంకటలక్ష్మీ, మేళ్ళచెరువు అరుణ, మంగాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడపు రాజేష్, స్ధానిక వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్ధానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, వెన్నబోయిన శ్రీను, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల




## షిర్డిసాయిబాబా విగ్రహం ప్రాణప్రతిష్ట, అన్నదానం



*నేలకొండపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:*

మూటాపురం గ్రామం నందు నూతనంగా నిర్మించిన శ్రీషిర్డిసాయి దేవాలయం నందు అయిదున్నర అడుగుల శ్రీషిర్డిసాయి బాబా పాలరాతి విగ్రహం ప్రాణ ప్రతిష్ట చేసారు. పూజ్య గురువులు అమ్మల సాంబశివరావు ఆధ్వర్యంలో సాయి సేవకులు శనివారం హోమాలు, పూర్ణాహుతి, అన్నదానం కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నున్నా నవీన్, చావా శేఖర్, పురుషోత్తం, నున్నా రవికుమార్, బాగం హనుమంతరావు, బాగం హేమంతరావు, బాగం కిషన్‌రావు, చావా కోటయ్య, గుడిమళ్ళ మోహన్, గుడిమళ్ళ మధు, చావా జగన్, చావా కిరణ్, చావా ప్రవీణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త:*

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరంకుశ ధోరణితో తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని, ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెలీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో శనివారం బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ



ప్రభుతవం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ తెలంగాణ రాష్ట్రానికి రావాల్సి న నిధులను కేటాయించకుండా ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఈడీ కేసుల విచారణ పేరుతో ఇప్పుడు ఎమ్మెల్సీ కవితను ఢిల్లీ పిలిపించి విచారణ చేస్తున్నారని, ఈ క్రమంలో



బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని, దీనికి ఆయన వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంచర్ల సత్యనారాయణ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు ఆర్మీ రవి, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పరికపల్లి చంద్రశేఖర్, దూదిమెట్ల శ్రీను, సర్పంచ్ మంచా నాయక్, కృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించండి



*నేలకొండపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:*

సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు అమరజీవి వజ్జ చిన్న వెంకయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం మండ్రాజుపల్లికొత్తూరు నందు గ్రామ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ వజ్జ చిన్న వెంకయ్య మూడవ వర్దంతిని ఘనంగా నిర్వహించారు. చిన్న వెంకయ్య స్థూపం వద్ద గల చిత్రపటంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిపిఎం పార్టీ జండాను ఆగ్రామ పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు ఆలగడప అంజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రచ్చ నర్సింహరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, దండ గోవిందరావు, దండ రాధాకృష్ణ, చిన్న వెంకయ్య కుమారుడు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ నోరును అదుపులో పెట్టుకో

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

*కొండమల్లేపల్లి ,మార్చి11,ప్రభాతవార్త:*

బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోకపోతే మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని కొండమల్లేపల్లి జెడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసన వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. జెడ్పిటిసి సరస్వతమ్మ మాట్లాడుతూ మహిళలను గౌరవించలేని అధ్యక్షుడు అని, ఇలాంటి దౌర్భాగ్య స్థితి బిజెపి పట్టిందని విమర్శించారు. రోజురోజుకు బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆధరణతో బిజెపి నాయకులకు మతి భ్రమించి మాట్లాడుతున్నారని , త్వరలో బిజెపి పార్టీకి ప్రజలే పాడె కట్టె రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. కవితకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేసాని లింగారెడ్డి, ఉప సర్పంచ్ గంధం సురేష్, కందూర్ కళావతి, కార్యదిర్శ బొడ్డుపల్లి ధర్మా, వ సంధ్య, పద్మావతి, లక్ష్మమ్మ, కాలమ్మ, శ్రీదేవి, అలివేలు, బద్దునాయక్, గోవిందనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

*దేవరకొండ,మార్చి11,ప్రభాతవార్త:*

తెలంగాణ మహిళా సమాజాన్ని కించపరిసేనత మహిళలు ఊరుకోరని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్



రవీంద్రకుమార్ అన్నారు. ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచితవ్యాఖ్యలకు నిరసనగా శనివారం దేవరకొండలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను గౌరవించలేని దౌర్భాగ్య స్థితిలో బిజెపి ఉందని,వారు చేసే అన్యాయాలను ఎదిరిస్తే కేసులు పెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి రాష్ట్రంలో రోజురోజుకు ఆధరణ తగ్గుతున్నందున రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ,రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడమే బండి సంజయ్‌కు ఉన్నపని అన్ని అన్నారు. బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని, తెలంగాణ మహిళ సమాజాన్ని కించపరిస్తే మహిళలు చెప్పుతో కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపిపి నల్లగాసు జాన్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి, పొన్నబోయిన భూదేవి సైదులు, తస్కిన్ సుల్తానా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుహన్మంత్ వెంకటేష్‌గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,మహిళలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనఅ్నరు.

## ఎన్ఎస్‌పీ అధికారులు అలసత్వం వీడాలి: ఎమ్మెల్యే సండ్ర

*పెనుబల్లి రూరల్, మార్చి 11, ప్రభాతవార్త:*

ఎన్ఎస్‌పీ అధికారులు అలసత్వం వీడాలని నాగార్జునా సాగర్ ప్రాజెక్టులో కావాల్సినంత నీరు ఉన్నా ఖమ్మంజిల్లాలో సుమారు లక్ష ఎకరాల సాగు భూమి నీరు లేక ఎండిపోతుందని దీంతో రైతలు అయోమయ పరిస్థితిలో ఉన్నారని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. శనివారం ఆయా ప్రాంతాల రైతులు ఈ సమస్యపై ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను కలువగా ఆయన స్పందిస్తూ కల్లూరు ఎన్ఎస్‌పీ కార్యాలయ అధికారులను కలిసి ఈ విషయమై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ఎకరా కూడా ఎండ కుండా నీళ్లు ఇవ్వాలని ఆదేశించినా అధికారుల సమన్వయ లోపం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఇక నుంచి వరి కోతలు అయ్యేంత వరకు అధికారులు హెడ్ క్వార్టర్‌లో లో ఉంటూ కెనాల్‌ను పర్యవేక్షించాలని లేదంటే ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కనగాల వెంకట్రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, చింతనిప్పు సత్యం, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# యువకుల పై దాడి దారుణం: సురేష్

*కొండమల్లేపల్లి ,మార్చి11,ప్రభాతవార్త:*

చందంపేట మండలం కోరుట్ల గ్రామపంచాయితి నిధులు దుర్వినియోగం అయ్యాయని నిలదీసిన గ్రామ యువకులపై దాడి చేయడం ఎంతో ధారుణవ ని ఆల్‌ఇండియా సమతాసైనిక్ ధళ్ జిల్లా ఉపాధ్యక్షులు, చింతకుంట్ల గ్రామ ఉప సర్పంచ్ యేకుల సురేష్ ఆన్నారు. గ్రామాభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తున్న విద్యావంతులైన యువకులు నిధుల దుర్వినియోగంపై , పాలకవ ర్గంపై నిలదీసినందుకు వారిపై దాడి చేయడం సమజసం కాదన్నారు. దాడి చేసినవారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని , పాలకలవర్గంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో ఇలాంటిసంఘటనలుపునరావృతం కాకుండా అధికారులు చూడాలని కోరారు. గ్రామ నిధులపట్ల జిల్లా, గ్రామ స్థాయి అధికారుల కుమ్మక్కైయ్యారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఫోక్సోయాక్ట్, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో సకాలంలో చార్జ్‌షీట్ దాఖలు చేయాలి

- వ్యవస్థీకృత నేరాలపై నిరంతరం నిఘా
- సీసీ కెమెరాల అవశ్యకత, ఏర్పాటుపై క్షేత్రస్థాయిలో దృష్టి: సీపీ





ఖమ్మం క్రైం, మార్చి 11 ప్రభాతవార్త: ఫోక్సో యాక్ట్, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, ఎస్సీ ఎస్టీ గ్రెవ్ కేసుల్లో విచారణ వేగవంతం చేసి చార్జ్‌షీట్ సకాలంలో దాఖలు చేసేలా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ తెలిపారు. శనివారం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం కమీషనరేట్ అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుపై విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యమై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చేలా, కాలేజీల్లో సైబర్ అవెర్నెస్ ప్రోగ్రాం, యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే క్రిమినల్స్, తీవ్రమైన నేరాలకు పాల్పడే నిందితులపై పీడీ యాక్ట్ అమలు కోసం ప్రతిపాదన పంపాలని, ఆయా కేసుల్లో నిందితులకు శిక్షపడేలా చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. పటిష్టమైన నిఘా వ్యవస్థ రూపొందించి జిల్లా సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ల వారీగా పలు నేరాలపై సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, అడీషనల్ డీసీపీ (ఎ.ఆర్) కుమారస్వామి, ఏసీపీలు గణేష్, రామోజీ రమేష్, రెహ్మాన్, ప్రసన్న కుమార్, రామానుజన్, వెంకటస్వామి, రవి, పాపారావు, సీసీఆర్బీసిఐ గోపి, వివిధ పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం

-అధిక సంఖ్యలో వీక్షించి తరించిన భక్తజనం



భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతా రామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను వేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి: సిపిఎం




చర్ల ప్రభాతవార్త: చర్ల మండల కేంద్రంలో బీఎస్ రామయ్య భవనంలో మచ్చా రామారావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కొలగాని బ్రహ్మ చారి మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ సిపిఎం జన చైతన్య యాత్ర 17వ తేదీన వరంగల్‌లో మొదలవుతుందని, 19న చర్ల మండలానికి చేరుతుందని, 19వ తారీకు సాయంత్రం 3 గంటలకు బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈనెల 19న చర్లలో జరిగే జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కారం నరేష్, మండల కమిటీ సభ్యులు బందెల చంటి, తాటినాగమణి, శ్యామల వెంకట్, పార్టీ సభ్యులు పామరు బాలాజీ ఉన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మహిళా దినోత్సవం

సతీ సమేతంగా పాల్గొన్న ఎస్పీ వినీత్




కొత్తగూడెం క్రైం, మార్చి 11 – ప్రభాతవార్త: జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ ముగింపు వేడుకల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ నెల 8వ తేదీన ప్రారంభమైన వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా అధికారులు, సిబ్బందికి పలు క్రీడలను నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలను పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ముగిశాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు కూడా రాణించడం ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది కుటుంబాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నిరంతరం విధుల్లో నిమగ్నమైఉంటూ కుటుంబ సభ్యులతో గడపడానికి సమయం లేకపోయినా వారికి మద్దతుగా నిలుస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి సహాయ సహకారాలు అందిస్తున్న మహిళామణులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ శాఖలో 30 సంవత్సరాలుగా తమ సేవలను అందిస్తున్న మహిళా అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించారు. అడిషనల్ ఎస్పీ సాయిమనోహర్, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, డీఎస్పీలు రెహమాన్, రమణ మూర్తి, రాఘవేంద్రరావు, ఏఆర్ డీఎస్పీ విజయ్‌బాబు, ఆర్ఐలు కామరాజు, సోములు, ప్రసాద్, దామోదర్, సుధాకర్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## జడ్డీనే అంబులెన్స్

-అనారోగ్యంతో ఆదివాసీ మహిళ 12 కిలోమీటర్లు కాలినడకనే

చర్ల ప్రభాతవార్త:



ఏళ్లు గడుస్తున్న ఆదివాసీల గూడెలు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో నేటి కొన్ని ప్రాంతాలు విద్యా, వైద్యం వంటి మౌళిక వసతులకు ఆమడదూరంలో ఉన్నాయి. బస్తర్ జిల్లాలో అత్యంత వెనుకడిన ప్రాంతంగా పేరుగాంచిన బస్తనార్ బ్లాక్ పరిధిలోని బూర్గం గ్రామంలో ఓ నిండు గర్భిణీ ప్రసవ వేదన పడుతుండటంతో కుటుంబ సభ్యులు ఏం చెయ్యాలో పాలుపోక గ్రామానికి పన్నెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వైద్యశాలకు మంచంలో పడుకోబెట్టి అటవీ ప్రాంతం గూండా హాస్పటల్ తరలించారు. ఈ దృశ్యం చూసిన పలువురు హృదయ విషాదంతో తమ కెమెరాలకు పదునుపెట్టారు. వెంటనే సోషల్ మీడియాలో పెట్టడంతో ఇది వైరల్‌గా మారింది. కాగా స్థానిక నియోజకవర్గ ఎంఎల్ఏ రాంజ్యాన్ వెంజం ఫాంహౌస్ 12 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన జరిగింది. ప్రస్తుతం గర్భిణీ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం.

## కుంటినాగులగూడెంలో హాత్ సే హాత్ జోడో యాత్ర



పాల్వంచ, మార్చి 11 – ప్రభాతవార్త: పాల్వంచ పట్టణంలోని కుంటినాగుల గూడెంలో హాత్ సే హాత్ జోడో యాత్రను టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు బురదచల్లుకుంటు తెలంగాణ రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా చేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని స్కాం లేదని, ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు ఇస్తే తెలంగాణ ప్రజలు తలవంచడం అనడం హాస్యాస్పదం అని, లిక్కర్ మాఫియాలో కవిత పేరు ఉంటే తెలంగాణ ప్రజలకు ఏం సంబంధం అని అన్నారు. ఐదారు నెలల ముందే లిక్కర్ స్కాంలో కవిత పేరు వేస్తే అప్పుడే విచారించకుండా ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలను కేంద్ర ప్రభుత్వం తన గుప్పిట్లో పెట్టుకొని కాలయాపన చేసిందని, ఈ స్కాంను అడ్డుపెట్టుకొని బీజేపీ, బీఆర్ఎస్‌లు రాష్ట్రంలో ఉన్న సమస్యలను పకనకదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని, అప్పుడే ప్రజల కష్టాలు తీరుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చారీ, చాంద్‌పాషా, పైడిపల్లి మనోహర రావు, రాము నాయక్, శెట్టిపల్లి వెంకట్, కుర్సం రమేష్, కొండం వెంకన్న గౌడ్, వానపాముల రాంబాబు, వేముల ప్రసాద్ పాల్గొన్నారు.